RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్ BA.L.L.B.,M.C.J. వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 | సంచిక : 87 | ఆదిలాబాద్ | శుక్రవారం, ఆగస్టు 01, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# దేవాదాయ శాఖలో ఈ-ఆఫీసు సర్వీసును ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

■ ఇక పారదర్శకంగా ఫైళ్ల క్లియరెన్స్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖలో ఫైల్స్ క్లియరెన్స్ పనితీరును వేగవంతం చేసేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రాధాన్యతనిస్తున్నారు. గురువారం తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖకు సంబంధించి ప్రధాన కార్యాలయం కమిషనరేట్‌లో ఈ-ఆఫీస్ సర్వీసును మంత్రి ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ ఫైల్ వ్యవహారాలు వేగంగా, పారదర్శకంగా ముందుకు వెళ్ళనున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ ఎస్. వెంకటరావు తదితరులు ఉన్నారు.

పాలనా సంస్కరణలకు ఊతం

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ-ఆఫీస్ వల్ల దేవాదాయ శాఖలో సంస్కరణలు జరుగుతాయని, ఇదొక గొప్ప ముందడుగు అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ-ఆఫీసు ద్వారా ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్ చేయవచ్చన్నారు. డిజిటల్‌గా అన్నీ ట్రాక్ అవుతాయన్న కారణంగా సిబ్బంది మధ్య అపోహలు ఉండవన్నారు. అలాగే, ఫైల్స్ మాయం కావడం, తడిసిపోవడం, దొంగతనం లేదా అగ్ని ప్రమాదాల్లో నష్టం చెందడం లాంటి సమస్యలు ఉండవన్నారు. ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఉన్నతాధికారులు, ఈ-ఆఫీసు వల్ల వారి కార్యాలయాల్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర ఫైల్స్‌ను ప్రత్యేకంగా గుర్తించేందుకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. కొద్ది రోజుల్లో యాదగిరిగుట్ట టెంపుల్ సర్వీసులను కూడా డిజిటలైజ్ చేస్తామని, అనంతరం రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాలల్లో ఈ ఆఫీసు సర్వీసులు వినియోగిస్తామన్నారు. దీంతోపాటు పీఏలు, సీసీలు లాంటి మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువవుతుందన్నారు. ఈ-ఆఫీస్ సాఫ్ట్‌వేర్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటం అభివృద్ధి చేసిందని శైలజా రామయ్యర్ తెలిపారు. దీంతోపాటు అప్లికేషన్ నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉండబోవని, పారదర్శకతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాఘవాచారి, టెక్నికల్ మేనేజర్ సవిత హాజరయ్యారు.

ఈ-ఆఫీసు ద్వారా కారుణ్య నియామకానికి మంత్రి సురేఖ ఆమోదం ఈ-ఆఫీసు ప్రారంభోత్సవంలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదటి ఫైల్‌ను ఈ-అప్లికేషన్ ద్వారా ఆమోదించారు. ఒక కారుణ్య నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తికి తన తండ్రి మరణించగా దేవాదాయ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని మంత్రి సురేఖ మంజూరు చేశారు. ఈ-ఆఫీసు ప్రక్రియను విజయవంతంగా చేసినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకటరావును మంత్రి అభినందించారు. గత 15 రోజులుగా కమిషనర్ స్వయంగా కంప్యూటరైజేషన్ పనులను పర్యవేక్షించారని కొనియాడారు. ప్రతి సిబ్బందికి తగిన శిక్షణ కల్పించారని, ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలులోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.





## హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌కు

### మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్ : అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ - అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని




# తెలంగాణ క్రీడా రంగానికి మంచి భవిష్యత్తు

- నూతన క్రీడా విధానంతో మారనున్న క్రీడారంగ ముఖచిత్రం
- సీఎం రేవంత్ గారి ఆలోచనల ప్రతిరూపమే నూతన క్రీడా విధానం
- రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం-2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగము సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటము ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం-2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అందజేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత విస్తరించబోతున్నాయని

వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు.

ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

### అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ

### ఆర్థిక వ్యవస్థను నాశనం చేసింది రాహుల్ గాంధీ విమర్శలు..!

న్యూ ఢిల్లీ జూలై 31 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకాలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మండిపడ్డారు. ట్రంప్ 30-32 సార్లు కాల్పుల విరమణపై ప్రకటన చేరశారని.. ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయని వ్యాఖ్యానించారన్నారు. ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారని.. అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. దీని వెనుక అసలు కారణాలు ఏంటీ? ఆయనపై ఎవరి నియంత్రణ ఉంది? విదేశాంత మంత్రి ప్రసంగాలు చేస్తూ.. దేశ విదేశాంగ విధానం ఆకట్టుకుంటుందని చెబుతున్నారని విమర్శించారు. ఓ వైపు అమెరికా.. మరో వైపు చైనా వెంట పడుతోందని..

ప్రతినిధి బృందాలను పంపినా ఓ దేశం పాకిస్తాన్ వైఖరిని ఖండించలేదన్నారు.దేశాన్ని ఎలా పరిపాలిస్తున్నారంటూ నిలదీశారు. పూర్తిగా గందరగోళ పరిస్థితి ఉందని.. మోదీ తన ప్రసంగంలో చైనా, ట్రంప్ పేర్లను ప్రస్తావించలేదని.. పాకిస్తాన్ సైనిక అధిపతితో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భోజనం చేస్తున్నారని.. తాము గొప్ప విజయం సాధించామని ప్రధాని చెబుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయం ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఈ విషయంలో ట్రంప్ వాస్తవాలు చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తుందని ప్రపంచమంతా తెలుసునని.. అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందన్నారు. మోదీ ఒకే వ్యక్తి పని చేస్తారని.. ఆ వ్యక్తి అదానీ మాత్రమేనన్నారు.



## బీసీ చైతన్య రథాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : బీసీ బిల్లుల సాకారం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు చేపట్టబోయే 72 గంటల నిరాహారదీక్ష కు మద్దతుగా జిల్లా కేంద్రాలకు బీసీ చైతన్య రథాలు బయల్దేరాయి. జిల్లాలకు తరలుతోన్న బీసీ చైతన్య రథాలను గురువారం బంజారాహిల్స్ లోని తన నివాసం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు. యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

# స్పీకర్ అనర్హత వేటు వేయాలి

### -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు

హైదరాబాద్ : సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని నిరూపించిన సుప్రీంకోర్టుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కోర్టులను తప్పుదోవ పట్టించాలన్న కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొని అంతిమంగా సత్యమే గెలిచిందన్నారు. గౌరవప్రద స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ చేసిన నీతిమాలిన, రాజ్యాంగ వ్యతిరేక ఫిరాయింపుల రాజకీయానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ లాంటిదన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసిన కేటీఆర్, ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రాహుల్ గాంధీ తన నిజాయితీ, నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు. పార్టీ మారితే ఆటోమేటిక్ గా అనర్హత వర్తించాలని పాంచ్ న్యాయ్ పేరుతో చెప్పిన రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించాలన్నారు. పాంచ్ న్యాయ్ పేరుతో చెప్పిన నీతులను రాహుల్ గాంధీ ఆచరణలో చూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ,రాజ్యాంగానికి ధర్మకర్తగా నిలిచే గౌరవ సుప్రీంకోర్టు ఎత్తి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను అడ్డుకుని తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు కేటీఆర్. పార్టీ ఫిరాయింపుల పైన రాష్ట్రానికో నీతి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక నీతి, ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఒక నీతి అన్నట్టుగా



వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అవకాశవాద వైఖరిని ప్రశ్నించి తనకు వెన్నుముక ఉందని నిరూపించుకునే అవకాశం రాహుల్ కు వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రజాస్వామిక సూక్తులను వల్లెవేస్తూ తిరిగితే సరిపోదన్న కేటీఆర్, తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన నీతిమాలిన ఫిరాయింపులను తిరస్కరించాలని రాహుల్ గాంధీకి హితబోధ చేశారు. లేకుంటే చరిత్రహీనుడిగా రాహుల్ గాంధీ మిగిలిపోతాడని కేటీఆర్ హెచ్చరించారు. ఫిరాయింపులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లు భారత రాజ్యాంగాన్ని మరింత కాలం అవహేళన చేయరని ఆశిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల పైన అనర్హత విధిస్తూ వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశ ప్రజాస్వామిక చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కోసం భారత రాష్ట్ర సమితి తరపున సమర్థవంతమైన వాదనలు వినిపించిన న్యాయవాద బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తరఫున ఎన్నికైన 10 ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా.... కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది కార్యకర్తలకు కేటీఆర్ ధన్యవాదాలు చెప్పారు. 20 నెలల నుంచి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు, అప్రజాస్వామిక, అవినీతి రాజకీయాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ పార్టీకి అండగా ఉన్న లక్షలాదిమంది కార్యకర్తలు గొప్ప స్ఫూర్తిని చాటారని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పు తో రానున్న మూడు నెలల్లో 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు వస్తాయని భావిస్తున్నామన్న కేటీఆర్, ఉప ఎన్నికలకు పార్టీ సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఉప ఎన్నికల్లో గెలుపు కోసం పని చేద్దామని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# నల్లగొండ జిల్లా ఆస్పత్రులను అభివృద్ధి చేస్తాం

◆ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తాం

◆సమీక్షా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు .అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష



సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎంసి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు.

# సంపాదకీయం

## రెండు దశాబ్దాల కల నెరవేరిన వేళ..

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి 2003వ సంవత్సరంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. వేలాది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. 2004 ఏప్రిల్‌లో పరీక్ష రాశారు. అదే ఏడాది జూన్‌లో ఫలితాలు కూడా ప్రకటిం చారు. తర్వాత నెలలో నియామక ప్రక్రియ ఉంటుందని చెప్పిన ప్రభుత్వం, ఆ నియామకాలను 2005 నవంబర్‌లో పూర్తి చేసింది. అయితే 2004లో జనవరి ఒకటి నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమల్లోకి వచ్చిన నూతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని, అదే ఏడాది సెప్టెంబర్ ఒకటి నుండి అప్పటి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో 2003లో విడుదలైన నోటిఫికేషన్‌లో ఈ నూతన పెన్షన్ పథకాన్ని గురించి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కేవలం నియాకవు తేదీని పరిగణించింది. డీఎస్సీ-2003 వారికి జీపీఎఫ్ స్థానంలో సీపీఎస్ ఖాతా ప్రారంభించింది. దీంతో ఆందోళనకు గురైన డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు వారి సంఘాల సహాయంతో ప్రభుత్వ పెద్దలను, అధికారులను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. పైగా వారికి నూతన పెన్షన్ పథకాన్నే అమలు చేసింది. పాత పెన్షన్ స్కీమ్‌నే కొనసాగించాలని విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో డీఎస్సీ-2003 ఉపాధ్యాయులే నాయ కులుగా, కార్యకర్తలుగా "డీఎస్సీ-2003 పాత పెన్షన్ సాధన సమితి"ని ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని ప్రారంభించారు. పాత పెన్షన్ అమలుకు రాజకీయ నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యం కారణంగా, తప్పనిసరి పరిస్థితుల్లో న్యాయం కోరుతూ 2019లో సీనియర్ న్యాయవాది, కీర్తిశేషులు రామచంద్రరావు ద్వారా హైకోర్టును ఆశ్రయించారు. ఆనాటి నుండి హైకోర్టులో సుదీర్ఘ కాలంలో అనేక వాద ప్రతివాదనలు జరుగుతున్న కాలంలోనే, కేంద్ర ప్రభుత్వం 2023లో ఇదే తరహాలో నియామక ప్రక్రియ ఆలస్యం చేసింది. దీంతో కొంతమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోకి అనివార్యంగా నెట్టివేయాల్సి వచ్చింది. అయితే వారికి పాత పెన్షన్‌కు అవకాశం కల్పిస్తూ మెమో నంబర్ 57/5 కేంద్రం విడుదల చేసింది. దీంతో పాత పెన్షన్‌ను కొంతమందికి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఇదే సమస్యను ఎదుర్కొంటున్న 2023 ఉద్యోగులకు ఇన్నాళ్ల తర్వాత హైకోర్టు న్యాయం చేసింది. పాత పెన్షన్‌నే అమలు చేయాలని మొన్న తన తుది తీర్పును వెలువరించింది. దీంతో ఉద్యోగులకు పెన్షన్ పథకం నిర్ధారించే సందర్భంలో ఆ ఉద్యోగి నియామక నోటిఫికేషన్ తేదీలనే పరిగణించా లని ఈ తీర్పుతో కోర్టు స్పష్టతను ఇచినట్లయింది. ఈ తీర్పు వలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది వేల మంది ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూరుతుంది. దీనివలన కేంద్ర ప్రభుత్వం అజమాయిషీలో పనిచేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం నిర్వహణా సంస్థ ఎన్‌పీఎస్, ఎన్ఎస్‌డీఎల్ నుండి, ప్రభుత్వం, ఉపాధ్యాయుల భాగస్వామ్య పద్ధతిలో పెట్టుబడి పెట్టిన డబ్బులు తిరిగి జీపీఎఫ్‌కు బదలాయించేందుకు కేంద్రం అనుమతి ఇస్తుంది. పైగా ఇన్ని వేల మంది ఉపాధ్యాయులకు వారి పదిశాతం చందాకు తోడుగా ప్రభుత్వం కలిపి ఇస్తున్న పద్నాలుగు శాతం చందా డబ్బులు ఇక నుండి వీరి పేరు మీద పెన్షన్‌నిధికి జమ చేయాల్సిన అవసరం ఉండదు. ఆ మేరకు ప్రభుత్వానికి నెలకు సుమారు పదికోట్ల నుండి పదమూడు కోట్ల రూపాయల వరకూ ఖర్చు తగ్గుతుంది. ఈ విధంగా న్యాయం కోసం ఇన్నేండ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు వందల మంది ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇన్నేండ్ల తర్వాత తుది తీర్పు వెలువడటంతో రెండు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న వారి కల నెరవేరినట్లయింది.

# విస్తృత వ్యాధిగా ఊపిరితిత్తుల క్యాన్సర్

క్యాన్సర్ వ్యాధి అంటేనే భయపడతాం. క్యాన్సర్ వ్యాధికి పూర్తి చికిత్స పద్ధతులు లేవవి కంపించి పోతాం. క్యాన్సర్ వ్యాధుల్లో విస్తృతమైనదిగానే కాకుండా ప్రాణాంతకమైనదిగా ఊపిరితిత్తుల లేదా లంగ్ క్యాన్సర్‌ను గుర్తించారు. తొలుత వ్యాధి లక్షణాలు కనుపించకపోవడంతో అంతిమ దశలో నిర్ధారణ జరిగి ప్రాణాంతక దుస్థితికి చేరుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ పట్ల అవగాహన కొరవడడం, ఆలస్యంగా రోగ నిర్ధారణ జరగడం, నివారణ మార్గాలను ప్రచారం చేయడం, ఈ వ్యాధి పట్ల పలు అపోహలు చక్కర్లు కొట్టడంతో దీని పట్ల సంపూర్ణ కనీస జ్ఞానం కలిపించడానికి ప్రతి ఏట 01 ఆగష్టు రోజున "ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినం (వరల్డ్ లంగ్ క్యాన్సర్ డే)" పాటించడం 2012 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినం – 2025 ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఊపిరితిత్తుల కణజాలం అపరిమితంగా, నియంత్రణ కోల్పోయి పెరడంతో గడ్డలు ఏర్పడడాన్ని లంగ్ క్యాన్సర్ అని పిలుస్తూ, ఈ గడ్డలు ఇతర శరీర భాగాలకు వ్యాపించడం కూడా గమనించారు. ప్రపంచవ్యాప్తంగా పలు రకాలైన క్యాన్సర్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్లనే అధిక మరణాలు నమోదు అవుతున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధికి ప్రధాన కారణం స్మోకింగ్ లేదా పొగ తాగడాన్ని గుర్తించారు. ఫస్ట్ హాండ్ లేదా సెకండ్ హాండ్ స్మోకింగ్ లేదా ప్రత్యక్ష, పరోక్షంగా పొగ తాగడంతో పాటు పలు ఇతర కారణాల వల్ల కూడా లంగ్ క్యాన్సర్ రావచ్చు. దీర్ఘకాలం పాటు కలుషిత గాలి పోల్చడం, పని ప్రదేశంలో ఆజ్‌బెస్టాస్/డిజిల్/సిలికా/ఆర్సనిక్/రెడాన్ వాయువులను పీల్చడం, జన్యుపరంగా తల్లితండ్రుల నుంచి పిల్లలకు సోకడం లాంటి కారణాలతో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ రావచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల్లో దగ్గు, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శ్వాస ఆడకపోవడం, దగ్గినపుడు రక్తం పడడం, అలసిపోవడం, బలహీనత, గొంతు బొంగురు పోవడం లేదా కర స్వరం మారడం, మెడ వాపు, ఎముకల నొప్పి, న్యుమోనియా, బ్రాంకైటిస్ లాంటి పలు రోగ లక్షణాలు బయట పడతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఎక్స్-రే, సిటీ స్క్యాన్, పిఈటి-సిటీ స్క్యాన్, బ్రాంకోస్కోపీ, బయాప్సీ, స్పూటమ్ సైటాలజీ లాంటి పరీక్షలు చేస్తారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స మార్గాల్లో సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ, పలు అత్యాధునిక డిజిటల్ టెక్నిక్స్‌ను వినియోగిస్తున్నారు. పొగ తాగడం ప్రధాన కారణంగా గుర్తించబడిన ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి పొగ తాగని వ్యక్తులకు కూడా రావచ్చు. పొగ తాగడమనే దురవాటుకు దూరంగా ఉండడంతో పాటు త్వరగా తొలి దశలోనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం, కలుషిత గాలి పేల్చకుండా చూసుకోవడం, పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. తొలి దశలో గుర్తించి ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధిని చికిత్సతో నయం చేయవచ్చు. వ్యాధి నిర్ధారణ అయిన సందర్భంలో తగిన చికిత్సలు తీసుకోవాలి. క్యాన్సర్ అంటే సత్వర మరణం కాదని, క్యాన్సర్‌కు కూడా చికిత్స ఉందని ధైర్యంగా ఎదుర్కొని వైద్యం చేయించుకోవాలి.

# చరిత్రను తిరగరాసిన దివ్య

ప్రతి తరానికీ ఒక చరిత్ర ఉంటుంది. కొన్ని చరిత్రలు కాలగతిలో మిగిలిపోతాయి, మరికొన్ని తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. 2025 జులై నెలలో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ సాధించిన విజయం భారత చెస్ చరిత్రను తిరగరాసింది. ఫిడే మహిళల ప్రపంచ కప్‌ను గెలిచి, ఆమె కేవలం క్రీడాకారిణిగా కాకుండా, భారత మహిళా చెస్‌కు ఓ కొత్త శకాన్ని లిఖించిన నేతగా నిలిచారు. ఈ విజయం కేవలం ఒక స్పోర్ట్ టైటిల్ కాదు. ఇది ఒక దేశం పట్ల, ఒక కల పట్ల, తనపై ఉన్న విశ్వాసం పట్ల ఇచ్చిన సమాధానం. దివ్య దేశ్‌ముఖ్ కథ ఒక వ్యక్తిగత గాథ కాదు. ఇది లక్షలాది యువతిలో వెలిగే ఆశకు రూపం. చెస్ గేమ్ మౌనంగా సాగుతుంది. ఆ బోర్డు మీద శబ్దం ఉండదు. కానీ ఆ మౌనంలో మారుతున్న గేమ్ ప్లాన్‌లు, మెదడు చురుకుదనం అంతటా కొట్టిపడతాయి. దివ్య దేశ్‌ముఖ్ గెలుపు కూడా అలాంటిదే. బయటకు మామూలుగా అనిపించొచ్చు. కానీ ఆమె చేసినది ఒక బలమైన, అద్భుతమైన ప్రయత్నం. తన ప్రత్యర్థి, భారత చెస్ చరిత్రలో అత్యున్నత స్థాయిలో ఉన్న గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి. అంతటి అనుభవాన్ని, స్థిరతను ఎదుర్కొని, పలు రౌండ్ల తర్వాత ఫైనల్లో టై-బ్రేక్ గేమ్‌లో గెలిచి, దివ్య ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. ఇది మామూలు విజయం కాదు. ఇది ఒక తిరుగుబాటు.వయస్సుతో సంబంధం లేకుండా పట్టుదల ఎంత బలంగా ఉంటుందో నిరూపించిన ఘట్టం. పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందడం ఎవరికైనా సాధ్యపడదు. దివ్య దేశ్‌ముఖ్ కథలో గణాంకాలు ఎంతో చెప్పగలవు. 7 ఏళ్ల వయసులో ఫిడే రేటింగ్ ప్రారంభం, 13 ఏట వుమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్, 15 ఏట వుమెన్ గ్రాండ్ మాస్టర్, 2025లో ప్రపంచ కప్ విజయం, గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధన. కానీ ఈ గణాంకాల వెనుక ఉన్న కన్నీళ్లు, కడుపు మంట, కలపై ఉన్న నమ్మకం చెప్పడానికి సంఖ్యలు చాలవు. ఆమె కథ మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టే ప్రతీ సాధారణ పిల్లవాడి కథ. పాఠశాల ముగిసిన వెంటనే చెస్ బోర్డు ముందు గంటల తరబడి కూర్చునే జీవితం. ఓటమి అన్నప్పుడు కన్నీళు తడిపే గడ్డ. విజయం దగ్గర లోపాలు కనిపించి మరింతగా శ్రమించాల్సిన స్థితి. తల్లిదండ్రుల త్యాగం – ఆర్థికంగా, మానసికంగా ఇవన్నీ కలిసే గమ్యం సాధ్యమైంది. చెస్ బోర్డు మీద ఆమె వేసిన ఒక్కో ఎత్తుగడ ఆమె అంతర్గత విశ్లేషణకు, వ్యూహం బలానికి నిదర్శనాలు. ఫైనల్లో ప్రత్యర్థి ఒక దిగ్గజం అయినా, దివ్య భయపడలేదు. ఆమె ఆటలో దూకుడు ఉన్నా, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించింది. సూటిగా, ఒత్తిడిని అవకాశంగా మలచుకునే తత్వాన్ని చూసినప్పుడు ఆమె గురువు శ్రీనాథ్ ఎందుకు 'ధోనీ తరహా క్లచ్ ప్లేయర్' అన్నారో అర్థమవుతుంది. ఈ ఒక్క గెలుపు చెస్ బోర్డు వరకు పరిమితం కాదు. ఇది భారత మహిళా క్రీడాకారిణుల అభివృద్ధికి ఉదాహరణగా, తరతరాల ఆశలలో సరికొత్త పుటగా, సామాజిక అడ్డంకులను చెరిపేసే నిదర్శనంగా మారుతుంది.భారతదేశంలో చెస్‌కు ప్రాచీన చరిత్ర ఉంది. కానీ మహిళల రంగం లో ఒక పరిమిత స్థాయివరకు మాత్రమే విజయాలు నమోదయ్యాయి. కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి వంటి పేర్లు ఒక తరం ఆకర్షణగా నిలిచినా, ఇప్పుడు దివ్య దేశ్‌ముఖ్ వంటి యువతరపు ప్రతిభ కొత్త శక్తిగా మారుతోంది. ఇది సామర్థ్యాన్ని గుర్తించే సమాజానికి సంకేతం. ఈ గెలుపు ద్వారా మాత్రమే కాకుండా, దివ్య చూపించిన క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే తత్వం, టెక్నికల్ లోతు –ఇవన్నీ ఇప్పుడు భారత మహిళల చెస్‌కు ఒక కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇస్తున్నాయి. ఇది వ్యక్తిగత గెలుపును సామూహిక విజయంగా మార్చే అవకాశం. ఇలాంటి అద్భుత గెలుపును ప్రభుత్వాలు, కార్పొరేట్ రంగాలు మరింత శ్రద్ధగా పరిశీలించాల్సిన సందర్భాలు. ఒక యువతి అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గర్వించేలా చేయగలగడం అంటే, అది వ్యక్తిగత ప్రతిభ మాత్రమే కాదు. మరింత మంది దివ్యల కోసం ప్రణాళికలు, పెట్టుబడులు, శిక్షణ కేంద్రాలు, స్పాన్సర్ షిప్‌లు ఇప్పుడే మొదలుకావాలి. దివ్య దేశ్‌ముఖ్ విజయం ఆటలోనే కాదు, క్రీడా మౌలిక వసతులలో పెట్టుబడి పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేసే ఘట్టం. దివ్య దేశ్‌ముఖ్ గెలుపు మనం గర్వపడాల్సిన విషయం మాత్రమే కాదు. మనం ఆలోచించాల్సిన విజయం. ఏ సాధనా వృథా కాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పట్టుదల ఉంటే అసాధ్యం అనే మాటే ఉండదని ఆమె నిరూపించారు. ఆమె విజయగాథ తెల్లబోర్డుపై నల్లపావులతో నడిచిన తత్వజ్ఞాన పాఠం. అటువంటి ప్రేరణలు ఒక్కొక్కసారి దేశం దిశను మారుస్తాయి. మన కళ్ల ముందే మారుతున్న భారత చెస్ చరిత్రలో, దివ్య దేశ్‌ముఖ్ పేరు ప్రేరణ పుస్తకాల్లో తప్పకుండా ఉంటుంది.

# తల్లిపాలకు మించిన ఆహారం లేదు

పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ, పాలిచ్చేతల్లి ఉంటే చంటిపిల్లలకు ఇక ప్రపంచంలో ఏమీ అవసరం లేదనీ ఒకనాడు భావించే వారు. పిల్లల్ని కనడం, పాలివ్వడం ఒక వరంగా, మాతృత్వానికి పరాకాష్టగా భావించేవారు ఆనాడు. తల్లిపాల ద్వారా ప్రపంచం లోని క్షీరదాలు తమ పిల్లలను తమ పాలతోనే పెంచుతున్నప్పటికీ, ప్రకృతి సహజంగా ప్రసాదించిన తల్లి పాలను ఉపయోగించుకోక పోవడం మానవజాతి పరిణామంలో ఒక చిత్రాతి చిత్రమైన పరిస్థితి. నేడు వివిధ కారణాల వల్ల తల్లిపాలకు ప్రత్యమ్నాయం అనుసరించడం అత్యంత బాధాకరం. తల్లిపాలను భారత దేశంలో కేవలం 37 శాతం మంది పిల్లలే ఆరునెలల వరకు తాగుతున్నారు. అంటే పిల్లలకు ఎంత తక్కువ పాళ్ళల్లో తల్లి పాలు అందిస్తున్నారో అర్థం అవుతోంది. కారణం తల్లిపాల గొప్పతనం తెలియక పోవడం కావచ్చు, కొంతమంది వక్షోజాలు అందం తగ్గుతుందనో, లేదా ఇచ్చే వెసులుబాటు లేకపోవడమో కానీ చాలామంది శిశువులకి తల్లిపాల రుచి అందడం లేదు. నిజానికి చనుబాలు పిల్లలకు ప్రత్యేక ఔషధంగా పనిచేస్తాయి. తల్లిపాలను సరిగ్గా పిల్లలకు ఇవ్వగలిగితే ఏటా 8.23 లక్షల మంది పిల్లలను ఐదేళ్ల లోపు మరణించకుండా కాపాడు కోవచ్చు. పిల్లలకు చనుబాలు ఇవ్వక పోవడం వల్ల, రొమ్ము కేన్సర్లతో మరణిస్తున్న మహిళల సంఖ్య 20 వేల వరకు ఉంది అంటే ఈ సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (వరల్డ్ అలైన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ ఎక్షన్ ) సంస్థ పర్యవేక్షణలో డబ్ల్యు. హెచ్.ఓ, యునిసెఫ్, బి.పి.ఎన్.ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేర నియ్యవు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శిశువుకు తల్లిపాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగ గలుగుతుంది. తల్లి పాలలో కార్బోహైడ్రేట్స్ 7.1%, ఫాట్స్ 4.5%, ప్రోటీన్స్ 0.9%, మినరల్స్ 0.2%, డైజెస్టివ్ ఎంజైమ్స్, హార్మోన్లు, విటమిన్లు, యాంటీ బాడీలు, లింఫోసైట్లు ఉంటాయి. అందుకే తల్లిపాలను తప్పని సరిగా తాగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది. కన్న బిడ్డకు తల్లిపాలు పట్టించడం చాలా అవసరం. తల్లి పాలు తాగడం వల్ల పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనుక బిడ్డకు కనీసం ఆరు నెలలు నిండే వరకైనా తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యులు సూచిస్తుంటారు. మార్గదర్శకాల ప్రకారం 6 నెలల తర్వాత చనుబాలు మరిచి పోయేలా చేసి మరో ప్రత్నామ్నాయ ఆహారం ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు అవసరమైన పోషకాలు తల్లిపాల ద్వారా లభించాక, ఇతర ఆహారాల ద్వారా పిల్లలకు పోషకాలను అందించాలి. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. తల్లిపాలు పట్టించడం వల్ల శిశుకు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ, డయేరియా, వాంతుల సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లలు పెద్దయ్యాక ఊబకాయం, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యల ముప్పు తగ్గుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. ప్రసవమయిన మొదటి రోజు నుండీ నాలుగు రోజుల వరకూ రొమ్ముల నుండీ చిక్కటి పసుపు పచ్చటి ద్రవం స్రవిస్తుంది. దీనిని కొలోస్ట్రమ్ లేదా "ముర్రుపాలు" అంటారు. ఆ తర్వాతే తెల్లటి పాలు వస్తాయి. ఈ ముర్రుపాలు శిశువులకు చాలా ముఖ్యం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల జరుగుతుంది. బిడ్డకు మలబద్ధక సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవి సంబందించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లిపాల వలన... స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తేలింది. తల్లిపాలు... పిల్లల దశలో లుకేమియా వ్యాధి రాకుండా, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి పెద్ద వయస్సులో రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు – పిల్లల తెలివి తేటలను పెంచుతుంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున, ఇవి పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగ పడుతుంది. తల్లి పాలకు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. తల్లి ఒడిలో బిడ్డ ఉన్నందున బిడ్డ చాలా అనుకూలమైన స్థితిలో ఉంటుంది. తల్లి బిడ్డల మధ్య బాంధవ్యం పెరుగుతుంది. అలాగే తల్లికి కల లాభాలలో తల్లిపాలు ఇచ్చినందు వలన తల్లికి ప్రసవానంతర సమయంలో బరువు తగ్గుటకు దోహద పడుతుంది. మానసిక వత్తిడిని తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటివి రాకుండా స్త్రీని కాపాడుతుంది. ఎంత ఎక్కువ కాలం తల్లి బిడ్డకు పాలు ఇస్తే అంత మంచిది. వ్యాధులు నుండి అంతే ఎక్కువ కాపాడుతుంది. ఆవు లేక గేదె పాలు తీసుకున్న పిల్లలు ఎక్కువ అలర్జీ సమస్యలకు గురి అవుతారు.

# జీవశాస్త్ర పితామహులు భార్గవ

పుష్ప మిత్ర భార్గవ ( ఫిబ్రవరి 22, 1928 – ఆగష్టు 1, 2017) (పి.ఎం.భార్గవ) భారత దేశపు అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో ఒకరు. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) వ్యవస్థాపక డైరెక్టర్. భారత దేశంలో ఆధునిక జీవశాస్త్రం వాస్తుశిల్పిగా ప్రసిద్ధి చెందారు. భారత దేశంలో బయోటెక్నాలజీ రంగంలో మార్గదర్శకుడు మరియు "జెనెటిక్ ఇంజనీరింగ్" అనే పదాన్ని ఉపయోగించిన మొదటి వ్యక్తులలో ఒకరు. 70 వ దశకంలో బయో టెక్నాలజీ విభాగం ఏర్పాటులో భార్గవ కీలక పాత్ర పోషించారు. ఆయన హైదరాబాదులో మెడికల్ అవేర్ మరియు రెస్పాన్సిబుల్ సిటిజన్స్ ఛైర్మన్ కూడా. భార్గవ 1928 ఫిబ్రవరి 22 న అజయ్మేరు ( రాజస్థాన్ ) లో ఒక మధ్య తరగతి కుటుంబంలో, వైద్యుడు, ప్రజారోగ్య నిపుణుడైన రామ్ చంద్ర భార్గవ, గాయత్రి భార్గవ దంపతులకు జన్మించారు. 29ఏళ్ళప్రాయంలో కుటుంబం వారణాసికి మారగా, నేరుగా తొమ్మిదవ తరగతికి నేరుగా బెసెంట్ థియోసాఫికల్ స్కూల్లో చేరారు. పాఠశాల తర్వాత, అతను ఆ సమయంలో ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తమ సంస్థలలో ఒకటైన క్వీన్స్ కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. 1944 లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తో బీఎస్సీ, 1446లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ అలాగే 1949 లో 21 సంవత్సరాల వయస్సులో సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీ హెచ్ డీ పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి 1950 నుంచి 1953 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఐఐసీటీలో, ఉస్మానియా యూనివర్సిటీలో పరోశధకుడిగా పనిచేశారు. తర్వాత 1953 నుంచి 56 వరకు అమెరికా వెళ్ళి అక్కడి యూనివర్సిటీ ఆఫ్ విస్కానిసన్, మెడిసన్‌లో ప్రఖ్యాత శాస్త్రవేత్త హెడెల్ బర్గర్‌తో కలిసి విస్తృతమైన పరిశోధనలు చేశారు. 1956– 57 వరకు లండన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ రిసెర్చ్‌లో పనిచేసి, 1977లో ఇండియాకు వచ్చి తిరిగి హైదరాబాద్‌లోని సెంట్రల్ లాబొరేటరీస్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌లో చేరారు. తర్వాత ఐఐసీటీలో పనిచేస్తూనే, ఆధునిక జీవశాస్త్ర విభాగాలలో పరిశోధన సంస్థ అయిన హైదరాబాద్ సెంటర్ ఆఫ్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీని స్థాపించారు. 1977 ఏప్రిల్ 1 న అది సెమీ అటానమస్ కేంద్రంగా స్థాపించ బడింది. 1990 లో డైరెక్టర్ పదవి నుంచి రిటైర్ అయ్యారు.భార్గవ యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీలలో పనిచేశారు. 50 కి పైగా దేశాలలో పర్యటించారు. భార్గవ భారత ప్రభుత్వ విధానాల గురించి బాగా తెలిసిన వ్యక్తి. నేషనల్ నాలెడ్జ కమిషన్‌లో వైస్ ఛైర్మన్ పదవిని పొందారు. జాతీయ భద్రతా సలహా మండలిలో సభ్యుడిగా, భారత ప్రభుత్వ జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీలో భారత సుప్రీంకోర్టు నామినీగా పనిచేశారు. భార్గవ చాలాకాలంగా సైన్స్ మరియు హేతుబద్ధతను ప్రోత్సహించడంలో, మూఢనమ్మకాలను వ్యతిరేకించడంలో పాలు పంచు కున్నారు. 1946 లో శాస్త్రవేత్తల ట్రేడ్ యూనియన్‌గా స్థాపించబడిన అసోసియేషన్ ఆఫ్ సైంటిఫిక్ వర్కర్స్ ఇన్ ఇండియాతో సంబంధం కలిగి ఉన్నారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణలో భారతదేశ పౌరుల ప్రాథమిక విధిగా శాస్త్రీయ స్వభావాన్ని పొందు పరచడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మాలిక్యులర్ బయాలజిస్ట్ గా ఆయన అందించిన సేవలకు గాను 1986లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. భార్గవ 100 కి పైగా జాతీయ మరియు అంతర్జాతీయ గౌరవాలు, పురస్కారాలను అందుకున్నారు. భార్గవ వేలాది ఉపన్యాసాలు ఇచ్చారు. 550 కి పైగా ప్రముఖ వ్యాసాలు, ఆరు పుస్తకాలు రాశారు. 125 కి పైగా శాస్త్రీయ పత్రాలను ప్రచురించారు. హైదరాబాదు లోని ఉప్పల్‌లోని ఐదు అంతస్తుల నివాసంలో ఒక అంతస్తును పరిశోధన శాలకు, మరో అంతస్తును లైబ్రరీకి కేటాయించారు. ఇటీవల వరకూ ఆయన అనేక ఫార్మా కంపెనీలకు సలహాదారుగా పని చేశారు. ఆయన సంభవన ట్రస్ట్, భోపాల్, మరియు ప్రాథమిక పరిశోధన, విద్య మరియు అభివృద్ధి సంఘం, న్యూఢిల్లీలో 2005 మరియు 2007 మధ్య నేషనల్ నాలెడ్జ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశ వ్యాప్తంగా అసహనం, దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని నిరసన వ్యక్తం చేస్తూ..

2016లో పద్మభూషణ్ అవార్డును వెనక్కి ఇస్తున్నట్టు ప్రకటించారు. భారత ప్రభుత్వం విశ్వ విద్యాలయాలలో అకడమిక్ కోర్సులను ప్రవేశపెట్టాలని మరియు జ్యోతిషశాస్త్రంలో సైన్స్ డిగ్రీలను అందించాలని నిర్ణయించుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వ్రాతపూర్వక పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సిన్హా ఈ మెరిట్‌లెస్ పిటిషన్‌ను కోర్టుకు తీసుకు వచ్చినందుకు ఎలాంటి శిక్షా ఖర్చులు విధించలేదు. భార్గవ కూడా సుప్రీం కోర్టులో సంబంధిత మంత్రిత్వ శాఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా సవాలు చేశారు. దీనిని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చింది. పదవులు చేపట్టడానికి ఎప్పుడూ భయపడని, అధికారానికి ఎప్పుడూ తలవంచని, నచ్చని విషయాలను వ్యతిరేకించే వ్యక్తిత్వం ఉన్న పుష్ప మిత్ర భార్గవ ఆగష్టు 1, 2017 న హైదరాబాదులో మరణించారు.

# "నారాయణపురంలో కొత్త వెలుగు"

ఖమ్మం జూలై 31(వృదయం ప్రతినిధి): కల్లూరు : మండలంలోని నారాయణపురం గ్రామం గురువారం తెల్లవారుజామున ఉత్సాహభరిత వాతావరణంలో మేల్కొంది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగ్రామంలో నిర్మించిన నూతన గృహంలో గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 4.30 గంటల శుభముహూర్తం రాగానే వేదపండితుల మంత్రోచ్చారణలతో పవిత్ర పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యజ్ఞవేదిక ముందు వెలిగిన పవిత్ర జ్యోతి, కొత్త ఇంటి గోడలపై అలంకరించిన తోరణాలు గ్రామానికి పండుగ వాతావరణం తెచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస రెడ్డి తన సతీమణి మాధురి, తల్లి స్వరాజ్యం, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీలక్ష్మి దంపతులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. గ్రామమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది. పెద్దలు, బంధువులు, స్నేహితులు, స్థానికులు హాజరై మంత్రి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గృహ గడప దాటిన క్షణంలో గ్రామమంతా హర్షధ్వానాలతో మార్మోగింది. ఈ గృహప్రవేశం కేవలం ఒక శుభకార్యం మాత్రమే కాకుండా, నారాయణపురం ప్రజలకు గర్వకారణం, స్వగృహ గౌరవంగా నిలిచింది. గ్రామ సాక్షిగా బంధుత్వం, ఆప్యాయత, ఆనందం కలసిన ఆ క్షణాలు చిరస్మరణీయమయ్యాయి.

# పట్టపగలే టేకు దొంగల వీరంగం....

## టేకు చెట్ల వనాన్ని లూటీ చేస్తున్న దొంగలు

భద్రాద్రి కొత్తగూడెం జులై 31 (వృదయం ప్రతినిధి)టేకు చెట్లను పట్టపగలే మాయం చేస్తున్న టేకు దొంగలు. టేకు చెట్ల వనంగా ఉన్న భారీ టేకు చెట్లను పదుల సంఖ్యలో పట్టపగలే కటింగ్ మిషన్లతో కట్ చేస్తూ స్మగ్లింకు పాల్పడుతున్న సంఘటన రామవరం బ్రిడ్జి సమీపంలో ఉన్న సింగరేణి మ్యాగ్జిన్ ఏరియాలో చోటుచేసుకుంది. పట్టపగలే స్మగ్లర్లు చెట్లను మిషిన్లతో కట్ చేస్తుండగా దగ్గరలో ఉన్న స్థానికులు గమనించి ఘటన స్థలానికి చేరుకోగా స్థానికులను చూసి భయపడి టేకు దొంగలు టేకు కర్రలను వదిలి పారిపోయారని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లక్షలు విలువచేసే టేకు చెట్లని దొంగల పాలు కాకుండా రక్షించాలని ఇంతకుముందు ఎటు చూసినా టేకు చెట్లే కనిపించేవని ఇప్పుడు వాటి స్థానంలో వాటి మొదలు తప చెట్లు ఎక్కడ కనబడటం లేదని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వారు స్పందించి వారి సిబ్బందిని ఘటన స్థలానికి పంపిస్తామని తెలిపారు.

# పీవీకే 5 గనిలో పదవి విరమణ సన్మాన కార్యక్రమం.



భద్రాద్రి కొత్తగూడెం జులై 31 (వృదయం ప్రతినిధి)పీవీకే 5 గనిలో సిలివెరి రామస్వామి, పోషయ్య ఉద్యోగులు గురువారం రోజున పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరయ్యారు. సన్మాన గ్రహీతలను ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ రామస్వామి, పోశం ఇద్దరు ఉద్యోగులు కంపెనీలో గత 38 సంవత్సరాలు ఎలాంటి రిమార్క్స్ లేకుండా సర్వీస్ పూర్తి చేయడం గొప్ప విషయమని తెలిపారు. వీరు ఇద్దరు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణతో అధికారులు సూపర్ వైజర్ల సూచనలను పాటిస్తూ విధులు నిర్వహించే వారని కొనియాడినారు. రిటైర్మెంట్ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని కోరారు. రామస్వామికి, పోశం కి ఐ ఎన్ టీ యు సి తరపున పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సాంబమూర్తి, వై శంకర్, సీతారాం, వీరన్న, ఘన్ శ్యామ్, కొమ్ము సాంబయ్య, హుస్సేన్, రోహిత్, సారయ్య,ఎన్ శంకర్, బాలు,వీరితో పాటు అన్ని యూనియన్ ల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు బొమ్మలు బహుకరణ



ధర్మపురి జులై 31(వృదయం విలేకరి):ధర్మపురి వాస్తవ్యులు భీమనాతి మంగ అశోక్ జన్మదినం సందర్భం గా అంగన్వాడి కేంద్రం లోని గుర్రం బొమ్మలను పిల్లలకు బహుకరిం చారు. ఈ సందర్భంగా మంగ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో చాలా మార్పులు వచ్చాయని గతంలో కంటే ఇప్పుడు నూతన బోధనా పద్ధతుల ద్వారా పిల్లల మేధావికాసం చాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంగన్వాడి టీచర్ మాధవి లత, అంగన్వాడి ఆయా మల్లమ్మ చాలా ఓపికతో పిల్లలను సంరక్షిం చడం చాలా సంతోషకరంగా ఉందని, ప్రైవేట్ స్కూల్లో కంటే కూడా ఒక పద్ధతిగా ప్రీస్కూల్ పర్యవేక్షణ చేయడం తల్లులకు ఒక మంచి నమ్మకాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ధర్మపురి మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్ల కి ప్రతి తల్లి పంపించాలని ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని పిల్లలకు మానసిక ఆందోళన లేకుండా ఆటపాటల ద్వారా విద్యను అందించడంలో అంగన్వాడీ టీచర్స్ అందరూ కూడా సంసిద్ధులుగా ఉన్నారని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల టీచర్స్ సరిత, కనక తార, హరిష్ ప్రీస్కూల్ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రమును ప్రారంభించిన ఎమ్మెల్యే.

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో విద్యా వైద్యానికి ప్రాధాన్యత**
**దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి.**
**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**



పరకాల జులై 31 (వృదయం ప్రతినిధి): దామెర మండలం ఊరుగొండ గ్రామంలో 20 లక్షల ఎన్ హెచ్ ఎం నిధులతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య ఉప కేంద్రం ను గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి విద్యా వైద్యానిక ప్రాధాన్యతనుంచి ప్రజలందరికీ నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నదని అన్నారు. పల్లె దవాఖానలో అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని ప్రభుత్వ దావకానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత పాలకుల దోపిడితో అధిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్దుబాటు చేసుకుంటూ అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాల లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని వసతులను కల్పించడం జరుగుతుందని, కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యాన్ని అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందించడంతోపాటు ముఖ్యమంత్రి సహాయ నిధులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న ఆలోచన తొలగిపోయేలా ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో అభివృద్ధి చేయడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాల్సని ప్రజలను కోరారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు విద్యార్థుల సంక్షేమం,

పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, ప్రభుత్వం ఏం చేసింది ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది అనేది ప్రజలే ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



దమ్మపేట, జూలై 31(వృదయం ప్రతినిధి): దమ్మపేట మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మల్కారం గ్రామంలో రావూరి సాయికుమార్ చే నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హను రక్త పరీక్షా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు అనంతరం మందలపల్లి గ్రామంలో దారా రంగారావు, మనవడు శ్రీ మేఘన బాబు అనారోగ్యంతో మరణించగా భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంకంపాలెం గ్రామంలో బైట కన్నమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాకా రమేష్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి మండల నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆందోళనపై కలెక్టర్ స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులకు కఠిన ఆదేశాలు



అలంపూర్ జూలై 31 (వృదయం ప్రతినిధి) విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాలపై కఠిన చర్యలు తీసుకున్నామని, భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల కొరతపై రోడ్డెక్కి ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ పాఠశాలను స్వయంగా సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఏదైనా సమస్యను చట్టబద్ధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, మీ భద్రత మాకు అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నామని, రోడ్డెక్కే ప్రయత్నాలు ప్రమాదాలకు దారితీయే అవకాశముండటంతో అలాంటి పరిస్థితి మళ్లీ ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకూడదని అన్నారు. పాఠశాలలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్వైజర్ నవీన్‌లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్, వార్డెన్, హౌస్‌మాస్టర్‌లపై మెమో జారీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులపై బెదిరింపులకు పాల్పడుతున్న పాఠశాల భవన యజమానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు మరుగుదొడ్లను ఉపయోగించుకొనాలని, నెల రోజులలో అందరికీ సరిపడేలా కొత్త మరుగుదొడ్లు, బాత్రూంలను నిర్మించి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం న్యాయమైన పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. నాణ్యత లేని బియ్యాన్ని వెంటనే తిరిగి పంపి మంచి బియ్యాన్ని తెప్పించుకోవాలని, దీనిలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాఠశాలలో ఆర్.ఓ. ప్లాంట్ పనిచేయడం లేనందున తాగడానికి వెంటనే మినరల్ వాటర్ అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిత్యం బాధ్యతతో ఉండాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత విషయంలో పూర్తి నిఘా పెట్టాలని తేల్చి చెప్పారు. అనంతరం ఉండవల్లి మండలం కలుగొట్ల గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల ఒక విద్యార్థినికి పాము కాటుతో అనుమానం తో ఆసుపత్రికి తరలించిన ఘటనపై ఆమెతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత గల అంశం కావడంతో, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, పాములు, హానికర కీటకాలు దూరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజూ అందించాలని ఆదేశించారు. పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం పూర్తిగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కో ఆర్డినేటర్ అనీల, ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ, కేజీవీవీ ప్రిన్సిపాల్ పరిమళ, సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్, వార్డెన్ రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి సహకారంతో ధర్మపురి లో అభివృద్ధి పరుగులు

**పట్టణంలో తాగునీటికి శాశ్వత పరిష్కారం: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు**









ధర్మపురి,జులై 31(వృదయం విలేఖరి): సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ధర్మపురి పట్టణంలో అభివృద్ధి పనులు కొన్ని చోట్ల పూర్తి అయి, మరి కొన్ని చోట్ల ప్రగతిలో ఉన్నాయని, రానున్న రోజుల్లో పట్టణంలో తాగు నీటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో టీయూఎఫ్ఐడిసి నిధుల ద్వారా 12.80 కోట్లు మంజూరయ్యారని, 9 కోట్ల 15 లక్షలతో ఏడు కిలోమీటర్ల సీసీ రోడ్డు, ఆరు కిలోమీటర్ల సీసీ డ్రైన్ పట్టణంలోని వివిధ వార్డులలో పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. 30 లక్షలతో కమలాపూర్ రోడ్డు లోని ఇందిరమ్మ కాలనీలో చిల్డ్రన్ పార్క్ పనులు పూర్తి అయ్యాయని, 20 లక్షలతో ఎంట్రన్స్ ఆర్చ్ పనులు కమలాపూర్ రోడ్డు, నక్కలపేట్ రోడ్డు ఇందిరమ్మ కాలనీలో పనులు కొనసాగుతున్నాయన్నారు. ధర్మపురి పట్టణంలో అమృత్ 2.0 ద్వారా 23 కోట్ల రూపాయలతో తాగునీరు అభివృద్ధి పనుల కోసం మంజూరు అయ్యాయని ఇందులో భాగంగా 6 లక్షలు ఏడు లక్షల సామర్థ్యంతో రెండు వాటర్ ట్యాంకులు, 25 కిలోమీటర్ల పైప్ లైన్ లో పనులు పట్టణంలో కొనసాగుతున్నాయనీ. ధర్మపురి పట్టణంలో ఎస్ బిఎం 2.0 ద్వారా మురుగునీటి శుద్ధీకరణ కేంద్రం కొరకు 25 కోట్ల 40 లక్షలు మంజూరు అయ్యాయని ఈ పనులు





పూర్తయితే పట్టణంలో శాశ్వత మురికినీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్య రీత్యా కమలాపూర్ ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. ఇవే కాక పట్టణంలో కూడలి ల అభివృద్ధి, సుందరీకరణ పనులు ,సెంట్రల్ డివైడర్ మరియు లైటింగ్ ఇంకా ఇంటర్నల్ రోడ్స్ అండ్ డ్రైన్స్ సంబంధించిన ప్రపోజల్స్ తీసుకుని పనులకు సంబంధించి అంచనాలు తయారు చేసినట్లు వారు తెలిపారు. మంత్రి అడ్లూరి సహకారం తో రానున్న రోజుల్లో ధర్మపురి మరింత ప్రగతి పథంలో ముందుంటుందని అన్నారు

# శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికై .2,50,000 విరాళం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



వెల్దండ జులై 31 (వృదయం ప్రతినిధి) మండల లోని కుందారం తండా లోని వీరాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయల విరాళం అందజేశారు గురువారం నిర్వహించిన విగ్రహప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుదేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని,ఆలయాలు అభివృద్ధి చెందితేనే ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుందని,కుందారం తండా దేవాలయ అభివృద్ధికి గత పర్యటనలో ఇచ్చిన (రూ. 2,50,000/-)హామీ మేరకు మొదటి విడతగా ఒక లక్ష రూపాయల చెక్ అందించడం జరిగిందని, దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహప్రతిష్ఠాన చేస్తున్న సందర్భంగా,రెండో విడతగా ఒక లక్ష యాబై వేల రూపాయల చెక్ ను దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశామని, శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో కుందారం తండా ప్రజలందరు పాడిపంటలతో సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో...

దేవాలయ కమిటీ సభ్యులు,

మాజీ ఎంపీటీసీ గన్య నాయక్,మాజీ సర్పంచ్లు సవేందర్,లోక్య నాయక్,దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోతిలాల్, భగ్య,లోకేష్, సోమ్లా, శంకర్,నవీన్,సురేష్,ప్రవీణ్,మహేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం






ధర్మపురి జూలై 31( వృదయం విలేకరి ) ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో గురువారం పట్టణంలో ఎస్ హెచ్ గార్డెన్ లో డా. భాస్కర్ మదేకర్ నేత్ర వైద్యశాల రేకుర్తి సౌజన్యంతో,

రేకుర్తి వైద్యశాల వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 50 మంది పాల్గొన్నారు. రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్ సహాయం తో శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి అందులో 33 మందికి మోతే బిందువును గుర్తించి శస్త్ర చికిత్స అవసరమని వారిని గుర్తించి చికిత్స నిమిత్తం హాస్పిటల్ బస్సులో తీసుకొని వెళ్లడం జరిగింది. వారికి పరీక్షలు నిర్వహించిన తదుపరి వారిని రేకుర్తి బస్సులోనే ధర్మపురిలో చేర్చడం జరుగుతుంది. ఈ యొక్క శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మధ్యాహ్నం ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిన్న శ్రీనివాస్, మామిడాల రవీందర్, సర్జారావు, పప్పుల శ్రీనివాస్ సహకారంతో పులిహోర పంపిణీ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు జరపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జ రావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, డీసీ లు డాక్టర్ రామకృష్ణ, భీమనాతి అశోక్ వైస్ ప్రెసిడెంట్లు రంగ హరినాథ్, కట్ట శ్రీహరి, మార్కెటింగ్ చైర్మన్ ఇనుగంటి వినోద రావు,వెంకటేశ్వరరావు, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్,గోపతి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులలో నిందితునికి -3 సంవత్సరాల జైలు శిక్ష

**-1000 రూపాయల జరిమాన**



ధర్మపురి జులై 31(వృదయం విలేకరి): ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరెళ్ల గ్రామ శివారులో గల సాంబశివ ఆలయంలో తేదీ 04- 03-2025 సంవత్సరంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఆలయం లోకి ప్రవేశించి హుండీ పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను మరియు ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు దొంగలిం చారని ఆలయ కమిటీ చైర్మన్ రాజయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దొంగతనాలు చేసిన నిందితుడు ఉబూది శేఖర్, వయస్సు (22) సంవత్సరాలు, జగిత్యాలకు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగింది. కోర్టు కానిస్టేబుల్ మహేశ్ సాక్షుల ను ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్ రాజేష్ తమ వాదన వినిపించగా నేరం రుజువు కావ డంతో నిందితుడికి 3 సంవత్స రాల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి ఏగి జానకి తీర్పునిచ్చారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**తనిఖీ లో భాగంగా చంద్రు తండాలో పర్యటించిన డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్. కళావతి.**



తిరుమలాయపాలెం మండలం ,జూలై 31(వుదయం ప్రతినిధి): ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కలిగిస్తూ తిరుమలాయపాలెం మండలం లోని గ్రామాల్లో అక్కడక్కడ ప్రజలకి వస్తున్న విష జ్వరాలు ప్రభలకుండా ఉండేందుకు గ్రామాల్లో పర్యటిస్తూ డి ఎమ్ అండ్ హెచ్ వో డాక్టర్. కళావతి ప్రజలతో మాట్లాడుతూ మనచుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలని అరికట్ట వచ్చని ఖమ్మం డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ . కళావతి అన్నారు.డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో డిఎం అండ్ హెచ్ఓ చంద్రు తండా గ్రామాన్ని గురువారం సందర్శించారు.గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్లేడ్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర నుంచి ప్రజలకు అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన డిఎం అండ్ హెచ్ఓ%ా% జ్వరంతో బాధపడుతున్న వారందరికీ రక్త నమూనాలు సేకరించాలని అలాగే గ్రామంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ట్యాంకుల క్లోరినేషన్, వాటర్ లీకేజీలను సమీక్షించాలని ,వర్షాకాలంలో ప్రజలు కాచి,వడకట్టి చల్లార్చిన నీటినే సేవించాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి పీ వో దుర్గా , డాక్టర్ బి.వసుంధర ,ఏ ఎమ్ వో వెంకటేశ్వర్లు,హెచ్, ఇ వో వెంకట్ రెడ్డి సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సకల కళల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం...



పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా పరకాలలో ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సకల కళల పరిరక్షణ జేఏసీ జిల్లా జిల్లా సభ్యులు సీనియర్ కళాకారులు అక్బర్ పాష ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా, కళాకారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ దేశ్పాండే కళాకారులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధ కళాకారులకు పెన్షన్ మంజూరి చేయాలని వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్నీ కోరారు కలలను నమ్ముకొని కళాకారులు జీవనం సాగిస్తున్నారు వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఉచిత బస్సు సౌకర్యం హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సకల కళాకారులను ప్రచారం కోసం వాడుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పరకాల అంటే అంటేనే ఒక చారిత్రకమైన ప్రాంతమని హనుమకొండ జిల్లాలో జాతీయ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన కళాకారులున్నారని వారి శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు రాష్ట్రంలో ఉన్న నెహ్రూ బాల భవన్ లకు అత్యధిక నిదులిచ్చి పటిష్టం చెయ్యాలని అన్నారు చిన్నారి విద్యార్థులకు కళలపట్ల సాంస్కృతి పట్ల భావితరాలకు మన ప్రాచీన కళల కోసం ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. తదనంతరం సమావేశం అంతరం మురళిధర్ దేశ్పాండే గారికి ,వలస సుభాష్ చంద్రబోస్ కి కళాకారులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాకారులు పాడిన పాటలు అలరించాయి. ఈ సమావేశంలో పెంచల రాజేందర్ దండు చక్రపాణి సమ్మయ్య ఐలయ్య కళల కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్లో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హెచ్ ఎం. గోవింద సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శమని, తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుకు ఉంటుందని అన్నారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు కాబట్టి వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్యాలతో, వారి కుటుంబం సంతోషాలతో ఉండాలని కోరారు.అలాగే వారి సేవలు వివిధ రూపాలలో సమాజానికి ఎంతో అవసరం పడతాయని, అలాగే సమాజ సేవకు దోహదపడాలని అన్నారు. ఉపాధ్యాయుడిగా ఏ విధంగానైతే ఎక్కువ మంది పిల్లలకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందో, ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు.వారి భవిష్యత్తు జీవితం సుఖసంతృప్తులుగా సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ జన్మదినం ను పురస్కరించుకుని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ




పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి): :శివాజీ యువ సేన గౌరవ అధ్యక్షుడు , మాజీ కౌన్సిలర్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి.జయంత్ లాల్ జన్మదిన సందర్భంగా శివాజీ యువ సేన నాయకుడు వెనిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి రోగులకు పండ్లు మరియు బ్రేడ్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక బ్లడ్ బ్యాంక్ లో 10 మంది శివాజీ యూత్ నాయకులు రక్త దానం చేశారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ లో సుమారు 150 విద్యార్థిని విద్యార్థులకు 150 రూపాయల విలువ గల ఎగ్జామ్ ప్యాడ్, లాంగ్ నోట్ బుక్ మరియు రెండు జతల పెన్నులను అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జయంత్ లాల్ మాట్లాడుతూ విద్యార్థుల కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు ,అదే విధంగా పదవో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తన వంతు సహాయంగా నగదు బహుమతి అందిస్తానని చెప్పారు.

నా జన్మదిన సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శివాజీ యువసేన నాయకులకు సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి మరియు గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన నాయకులు విని శెట్టి రాజేష్ మరాఠి నర్సింగరావు ఎండి కాసిం జిల్లాల రాజకుమార్ పున్నమి అశోక్ పున్నమి అర్జున పున్నమానంద్ ఎం శివప్రసాద్ బి రాజు సంగం రామకృష్ణ మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్వో



లక్షెట్టిపేట, జులై 31 (వుదయం ప్రతినిధి): మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్వో డాక్టర్. హరీష్ రాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ... ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.రోగులకు సంభంధించిన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, సూపర్వైజర్లు వారి పరిదిలోని గర్భవతులకు సంభందించిన ఈటీడీ వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి రాపిడ్ ఫీవర్ సర్వే యొక్క యాక్షన్ ప్లాన్ను తయారు చేసుకొని ప్రబావిత గ్రామాల్లో వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు ఎప్పటికప్పుడు ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సతీష్, శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి

**-ఎంపీడీవో కె. సరోజ**



లక్షెట్టిపేట, జులై 31 ( వుదయం ప్రతినిధి): గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో సరోజ అన్నారు. గురువారం మండలంలోని జెండా వెంకటాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... డ్రైనేజీలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అనంతరం జెండా వెంకటాపూర్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఎంపీడీవో వెంట పంచాయతీ సెక్రటరీలు హరికృష్ణ, దుర్గాదేవి ఉన్నారు.

# మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



వెల్దండ జూలై 31 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తనిఖీ చేశారు.

పాఠశాలలో విద్యార్థుల కు అందుతున్న సౌకర్యాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు.

విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు.

గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100 % ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, డిఇఓ రమేష్ కుమార్ ఆదేశించారు.ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదల తో పాటు చర్యలు ఉంటాయన్నారు.అనంతరం కోట్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో డీఈవో మాట్లాడుతూ ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఇందులో పలు వురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అంతకుముందు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమానికి డిఇఓ హాజరయ్యారు.డీఈఓ వెంట మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు

# సాయి సాకేత్ రెడ్డి ఐశ్వర్య నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న నందిన్నె కాంగ్రెస్ పార్టీ నాయకులు



(గద్వాల జులై 31 వుదయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం శాసనసభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఏకైక కుమారుని నిశ్చితార్థ వేడుకల్లో గురువారం రోజు సూర్యాపేట జిల్లాలో జరిగిన బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఐశ్వర్య నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న కే టి దొడ్డి మండలం నందిన్నె గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడు, వెంకన్న నాయుడు, నందిన్నె మహాదేవ్, మెకానిక్ ఈరన్న గౌడ్, తలారి బోలప్ప తదితరులు పాల్గొన్నారులి

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నవీన్ గౌడ్.



ఖానాపురం జులై 31 వుదయం ప్రతినిధి.

మంగళవారిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా రెండవసారి బొమ్మగాని నవీన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్ర స్వామిదాస్, బైరు సునీల్, కార్యదర్శిలు పోసాని ఉపేందర్, బొచ్చు రాజన్న, సహాయ కార్యదర్శి ఎద్దు చిన్న మల్లేష్, కోశాధికారి వెన్నం జగన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు చెన్నబోయిన లింగయ్య, కట్ల లింగయ్య, రాగం కొమురయ్య, అందె పోషాలు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మండల ఉపాధ్యక్షుడు మూడు పుల్ సింగ్, మండల కార్యనిర్వాహణ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ సాహెబ్, కార్యదర్శులు కోరే రాములు, పులిగిల్ల నాగరాజు నాయకులు దేవినేని వేణుగోపాల్ రావు, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



లక్షెట్టిపేట, జులై 31 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల మైదానంలో ఈనెల 28న జరిగిన సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాల విద్యార్థులు 12వ సౌత్ జోన్ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ సేరు శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్ సి ఓ మాట్లాడుతూ... తమ పాఠశాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, క్యాంపు ల ద్వారా క్రీడల్లో శిక్షణ ఇవ్వడంతోనే పథకాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 3, 4వ తేదీన హనుమకొండలోని జేఎన్ఎస్ మైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నలుగురు విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు ఆర్ సి ఓ, ప్రిన్సిపాల్ మంగ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ తిరుమల్, పిడి, పిటీలు రాజేష్, నాంపల్లి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులను రహదారులపై వదిలితే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి)



పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై తిష్ట వేస్తున్నాయని దానివల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని పశు యాజమానులు తమ పశువులపై శ్రద్ధ వహించి రోడ్లపై సంచారం చేయకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు అదే కాకా వాహనదారులు తమ ఫోర్ వీలర్ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయకూడదని దానివల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనదారులు సమాజంపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు పశువులు రహదారులపై సచరించకుండా చర్యలు చేపట్టే విధంగా మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్త లు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ పోలీస్ శాఖల సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎస్సై శశాంక్ ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది ఎంపీడీవో కృష్ణయ్య



ఊర్కొండ జూలై 31(వుదయం ప్రతినిధి): ఊర్కొండపేట, గుండ్లగుంటతాండా, రెడ్యాతాండాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. బేస్మెంట్ లెవెల్ పనులు పూర్తి అయిన లబ్ధిదారులకు మొదటి విడత ఆర్థిక సహాయం కొరకు పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా ఫోటో కాప్చర్ చేయించడం జరిగింది. ఈ గ్రామాల సందర్శనలో శ్రీ తరుణ్, అసిస్టెంట్ ఇంజనీర్, హౌజింగ్, శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ ఇబ్రహీం, కుమారి సాయిరూప పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఎంపీడీఓ ఊర్కొండ

## వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూలై 31 (వుదయం ప్రతినిధి )మధిర మండలం దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పగిడిపల్లి సంజీవ్ జ్యోతి దంపతుల కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణవిజయశాంతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐతం ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు, తదితరులు

# దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట



**పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి):** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన మాచబోయిన ఓదేమ్మ కి వీల్ చైర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.

# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం



**బెల్లంపల్లి, జులై31 (వుదయం ప్రతినిధి) :** నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి, పెసర విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కే. సుష్మా తెలిపారు.. ఇందులో భాగంగా చౌటపల్లి, తాండూర్ గ్రామాలలో వరి మరియు పెసర పంటలను క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులకు చీడపీడల గురించి సూచనలు సలహాలు ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు. యు .శంకర్ , ఎం .వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ

- ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్
- పరకాల నియోజకవర్గం ఇంచార్జ్
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం



**పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి):** పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే పోరాటం తప్పదని మనమంతా ఏకతాటి పై ఉండి ఏకం కావలసిన అవసరం ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని మల్లేశం గౌడ్ అన్నారు.
పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బీసీ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోడెల సతీష్ ను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా రాయపర్తి శ్రీధర్ సాయికుమార్ ప్రధాన కార్యదర్శిగా చిర్ర హరీష్ కార్యదర్శిలు రాస రాజేష్, ఎండి హుస్సేన్ కోశాధికారి గోపరాజు లింగస్వామి కార్యవర్గ సభ్యులు దొమ్మటి భద్రయ్య చిర్ర భద్రయ్య ఏదునూరి లింగయ్య దానం ఓదెలు అనీలు ఉయ్యాల రమేష్ తడక పూర్ణచందరు తొక్కుల శ్రీనివాసు దుమ్మటి రమేష్ చిర్ర రాజయ్య చిర్ర సాంబయ్య కోడెల భాస్కరు కోడలు రాజేందరు ఎలగందుల విష్ణు చిర్ర వివేక్ తడక శ్రీనివాసు చిర ప్రశాంతు

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కోడెల సతీష్.

- ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్
- పరకాల నియోజకవర్గం ఇంచార్జ్
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం




పరకాల జులై 31 (వుదయం ప్రతినిధి): పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే పోరాటం తప్పదని మనమంతా ఏకతాటి పై ఉండి ఏకం కావలసిన అవసరం ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని మల్లేశం గౌడ్ అన్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బీసీ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోడెల సతీష్ ను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా రాయపర్తి శ్రీధర్ సాయి కుమార్ ప్రధాన కార్యదర్శిగా చిర్ర హరీష్ కార్యదర్శిలు రాస రాజేష్, ఎండి హుస్సేన్ కోశాధికారి గోపరాజు లింగస్వామి కార్యవర్గ సభ్యులు దొమ్మటి భద్రయ్య చిర్ర భద్రయ్య ఏదునూరి లింగయ్య దానం ఓదెలు అనీలు ఉయ్యాల రమేష్ తడక పూర్ణచందరు తొక్కుల శ్రీనివాసు దుమ్మటి రమేష్ చిర్ర రాజయ్య చిర్ర సాంబయ్య కోడెల భాస్కరు కోడలు రాజేందరు ఎలగందుల విష్ణు చిర్ర వివేక్ తడక శ్రీనివాసు చిర ప్రశాంతు గాజర్ల యల్లేశ్వరరావు బీసీ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం అడ్డుకట్ట వేయరేం..?

**జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి):** మహాదేవపూర్ మండలంలో అక్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్న అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి కాలేశ్వరంలో గోదావరిపై అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణం కావడంతో మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణ జరిగిన అనంతరం మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి ప్రజలకు రవాణా సౌకర్యం సులభం కావడంతో మహాదేవపూర్ కాళేశ్వరం గ్రామాలలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ఇదిలా ఉంటే మహాదేవపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన అక్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్న అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ఆ ప్రాంతంలో నెలల తరబడి నిర్మాణ పనులు కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు గతంలో అధికారులు సెలవులకు వెళ్ళినప్పుడు అక్రమార్కులు అక్రమ నిర్మాణా పనులు కొనసాగించేవారని ప్రస్తుతం యథేచ్ఛగా అక్రమ కట్టడాలు నిర్మితం అవుతున్నాయి అనే చర్చలు జరుగుతున్నాయి ఈ విషయంపై మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కి వుదయం ప్రతినిధి వివరణ కోరగా గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఇలాంటి అనుమతులు ఇవ్వలేదని అక్రమంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిసి నోటీసులు ఇవ్వడం జరిగిందని సమాధానం ఇచ్చారు.

## సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం, జులై 31 (వుదయం ప్రతినిధి):** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు.
సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి మంత్రివర్యులు తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా *మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ* సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు.
ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. *జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ* మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు.
మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ప్రకటన



ఖమ్మం వుదయం బ్యూరో జులై 31పార్టీ ఫిరాయించిన శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ 3 మాసాలలోగా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వాగతించారు.సుప్రీంకోర్టు ఈరోజు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పును అనుసరిస్తూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు.ఒకపార్టీ బీఫారంపై గెలిచిన చట్టసభల ప్రతినిధులు ఇంకో పార్టీలోకి ఫిరాయించిన సందర్భాల్లో వారికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సంవత్సరాల పాటు నాన్చడాన్ని న్యాయమూర్తులు తప్పుబడుతూ,త్వరితగతిన నిర్ణయం తీసుకోవలసిందిగా ఆదేశాలివ్వడం ఆహ్వానించదగినదని ఎంపీ వద్దిరాజు అన్నారు.

## మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపల్ సునిత**



ఖానాపురం జూలై 31 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావు పేట గ్రామ శివారు మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పెరక సునిత తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థులు అప్లై చేసుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగస్ట్ 2 వరకు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు ఏమైనా డౌట్లు ఉంటే ఈ క్రింది నెంబర్లకు 9948410004, 9177259597 ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ తెలిపారు.

## దీక్షకు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు



**జన్నారం, జూలై 31(వుదయం విలేఖరి) :** భారీ వాహనాలను అనుమతించాలని కోరుతున్న నిరాహార దీక్షకు జన్నారం మండలం ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు మద్దతు తెలియజేశారు. భూమాచారి చేస్తున్న దీక్ష గురువారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు అనుమతించాలని కోరుతూ గత 16 రోజులుగా జన్నారం మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త భూమాచారి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు.వెంటనే అటవీ ఆంక్షలను సడలించి భారీ వాహనాలు జన్నారం మండలం మీదుగా నడిచే విధంగా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగేష్, భాస్కర్ గౌడ్, నాగభూషణం, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మౌలిక వసతుల గల్లంతు

- గృహ ప్రవేశాలపై పేదల ఆశలు ఆవిరి



పెద్దపల్లి జిల్లా ,జూలై 31 (వుదయం) ప్రతినిధి:పెద్దపల్లి పట్టణ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో మౌలిక వసతుల కల్పన లేకపోవడం పేదల ఆశలకు గండికొడుతోంది. నిర్మాణాలు పూర్తయ్యి నూతన గృహాల్లోకి ప్రవేశం చేసే అవకాశం కలుగుతుందని ఆశపడ్డ లబ్ధిదారులు ఇప్పటికీ తాగునీరు, విద్యుత్, వీధిదీపాలు లేని పరిస్థితుల్లో నిరాశతో ఉన్నారు.ఇండ్ల వద్ద రోడ్లు అసౌకర్యంగా ఉండటంతో రాత్రి పూట రాకపోకలు కష్టంగా మారాయి. వ్యవసాయ ప్రాంతం కావడంతో పాములు, తేళ్లు భయపెడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వమే కేటాయించిన ఇళ్లలో నివసించలేని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మౌలిక వసతుల లేని ఈ ఇండ్లను ప్రభుత్వంగా పంపిణీ చేసినప్పటికీ, సదుపాయాల మేళవింపు లేకపోవడం బాధాకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. గృహ ప్రవేశాలకు సంబంధించిన హామీలు ఇప్పటికి నెరవేరకపోవడం వల్ల ఇంటి అద్దెలో ఉండే సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఇండ్ల కేటాయింపులో కొంతమంది బ్రోకర్లు డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి కట్కూరి సందీప్ మాట్లాడుతూ, "డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వాస్తవికంగా ఉపయోగించుకునేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. జిల్లా కలెక్టర్ తక్షణంగా జోక్యం చేసుకుని పనులను పూర్తి చేయించాలి" అని డిమాండ్ చేశారు.గృహ ప్రవేశం కోసం శ్రావణ మాసాన్ని ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం తగిన సమాధానమివ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు

# గీతా ఆసుపత్రిలో ఈనెల 2న ఉచిత మెగా వైద్య శిబిరం



నారాయణపేట టౌన్ జూలై 31(వుదయం ప్రతినిధి) : కిడ్ని మూత్ర సంబంధిత వ్యాదుల పై ఈనెల 2న గీత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహించినట్లు డాక్టర్ గీత విశ్వనాథ్ తెలిపారు. జిల్లా లోనే మొదటి సారిగా లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ్ పేట్, గీతమల్టి స్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 2వ తేది శనివారం ఉదయం 10గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రఖ్యాత కిడ్నీ శస్త్ర చికిత్స నిపుణులు వివేకానంద్ కట్టి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కిడ్ని మూత్ర సంబంధిత వ్యాధిపై ఉచిత చికిత్స తో పాటు మందులు పంపిణి చేయనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ లు తెలిపారు. ఈసందర్భంగా గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో మెగా శిభీరానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు కిడ్నీలో రాళ్లు మూత్రంలో మంట అతిమూత్రం మగ వారిలో సంతాన లేమి సమస్యలు ప్రాస్టేట్,కిడ్ని బ్లాడర్ క్యాన్సర్ చికిత్సలు అందింస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, కార్యదర్శి సాయినాథ్, కోశాధికారి రాధ, సదానంద్ చారి, డాక్టర్ వై మల్లికార్జున్, గందె ఉమాకాంత్, భీంచందర్ గౌడ్, సురేందర్ చారి, డాక్టర్ థౌసిప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- **రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసు శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి**



అలంపూర్ జూలై 31 (వుదయం ప్రతినిధి) : కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తున్నదని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నందు ఇందిరా మహిళా శక్తి, రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తే, ఇప్పుడు మూడు నెలలకు ఇస్తున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వం 2600 మహిళా సంఘాలకు వడ్డీ లేని రూ.3.15 కోట్ల రుణాలను అందించిందని వెల్లడించారు. తాము నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను రూ.175 కోట్లతో పార్టీలకతీతంగా, అవినీతికి తావు లేకుండా నిర్మించి ఇస్తున్నామన్నారు. గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులు, 1000 బస్సులకు యజమానులుగా చేసి మహిళలను నెలకు 59 వేల రూపాయల ఆదాయం కల్పించేందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు. భవిష్యత్ తరాల కోసం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని దేశంలోనే ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ముందుకు సాగాలని వారికి పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన 18
నెలలలోనే ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలో అవసరం మేరకు అన్ని వర్గాల వారికి కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు, యూనిఫామ్ తయారీ, వడ్ల కొనుగోలు కేంద్రాల వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రూ.3 కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, మహిళలకు బస్సులకు యజమానులుగా చేసి ఆదాయం సమకూర్చడం జరుగుతుందన్నారు. అలంపూర్ నియోజక వర్గానికి 3 కొత్త రేషన్ కార్డులు మంజూరు, 19 వేల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా అందిస్తున్న ఉచిత సన్న బియ్యాన్ని బాధ్యతగా వినియోగించు కోవాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజల ప్రయో
జనానికి అందుబాటు లోకి వచ్చాయని చెప్పారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అలంపూర్ నియోజక వర్గంలోని 2041 మహిళా సంఘాల సభ్యులకు 30.58 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, 2600 సంఘాలకు 3.15 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. మృతి చెందిన 23 మంది మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు 13.89 లక్షల బీమా చెక్కులను, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఉత్తర్వులను అందజేశారు
. తదనంతరం జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గొర్రెలకు నీలినాలుక వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో అలివేలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయండి



**మధిర, జూలై 31(వుదయం ప్రతినిధి) :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ పాఠశాల విద్యారంగం సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఎర్రుపాలెం మండలంలో వివిధ పాఠశాలలను ఉన్నత సందర్శించడం జరిగింది. జడ్పీహెచ్ఎస్ మామునూరు ఎర్రుపాలెం కాంప్లెక్స్ లో ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మరియు టి పి టి ఎఫ్ మండల బాధ్యులు దామోదర్ మాట్లాడుతూ ఆగస్టు ఐదు తేదీన ఖమ్మం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్న కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా పిఆర్సి రిపోర్టును బహిర్గతపరిచి 2023 జూలై నుండి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే ప్రకటించాలని 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి అర్హతలు గల ప్రతి ఎస్జిటి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం గా పదోన్నతి కల్పించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, టిఎస్జి ఎల్ఐ, సరెండర్, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నీటిని క్లియర్ చేయాలని, గురుకులాలు, కేజీబీవీ యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈకార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు నీలం అజయ్ కుమార్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, అనిత రెడ్డి,నీలం సైదారావు, ఎస్ వెంకమ్మ, భూషణ్ రాజు, తిరుపతమ్మ నవీన్ బాబి, నరసింహారావు షరీఫ్ సత్యనారాయణ, యాకోబు, రత్నకుమారి, సీతా కుమారి, దేవి ప్రియ, సహజహాన్ శ్రీను లుక్య టి పి టి ఎఫ్ బాధ్యులు ముత్తయ్య,సూర్యనారాయణ, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లు సాధన కోసం

**72 గంటల పాటు నిరాహార దీక్ష**

**యుపిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి**

**జాగృతి జిల్లా నాయకురాలు గట్టు కరుణ**




ఖమ్మం జూలై 31(వృదయం ప్రతినిధి): బిసి బిల్లు సాధన కోసం ఆగష్టు 4,5,6,7 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 72 గంటల పాటు నిరాహరదీక్ష
చేపడుతున్నట్లు యునైటెడ్ ఫూలే ఫ్రంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుంటి మంజులారాణి , తెలంగాణ జాగృతి జిల్లా నాయకురాలు గట్టు కరుణ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని బిసిలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.
ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బిసి బిల్లు కోసం కవిత నేతృత్వంలో అంతా ఐక్యమై ఉద్యమించనున్నట్లు తెలిపారు. కవితక్క పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆర్డినెన్స్ తెచ్చినట్లు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింల శాతం ఎంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో బిల్లు తెచ్చి కేంద్రంలో బిజెపితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కలిసి డ్రామాలాడుతోందన్నారు. బిసిలోని ఉపకులాల వుధ్య తగాదా పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇంకెన్నాళ్లు బిసిలను మోసం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే 42 శాతం బిల్లును ఆమోదించాలన్నారు. రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కవితక్క నేతృత్వంలో పోరాడతామన్నారు. రిజర్వేషన్లు ఖరారయ్యాకనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిల్లు కోసం జరిగే 72 గంటల పాటు నిరాహారదీక్షలో బిసిలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకురాళ్లు ఎం.భారతి, జాగృతి యూత్ ప్రెసిడెంట్ నాగేందర్, నేతలు ఉదయ్‌కిరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**8 నుంచి ఇంటర్ వరకు చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ**

**5 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**470 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి చర్యలు**



కూసుమంచి జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటిలి
ఖమ్మం జూలై 31(వృదయం ప్రతినిధి): కూసుమంచి, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, కష్టాలు ఉన్నా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షలతో జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి జూనియర్ కళాశాలను ఈ సంవత్సరంలోనే ప్రారంభిస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 10వ తరగతి చదివే ఆడ పిల్లలకు గత సంవత్సరం సైకిళ్ళను పంపిణీ చేశామని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి వచ్చిన విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం 8 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు సైకిల్స్ అందిస్తానని అన్నారు. విద్యారంగంలో కాస్త వెనుకబడి ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని విద్య పట్ల అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో 470 కోట్ల రూపాయలను విద్యా రంగంలో పాలేరు నియోజకవర్గానికి మంజూరు చేశామని అన్నారు. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, 208 కోట్లతో జే.ఎన్.టి.యూ. ఇంజనీరింగ్ కాలేజీ, 46 కోట్లతో ఐటిఐ కళాశాల, 5.5 కోట్ల జూనియర్ కళాశాల, తిరుమలాయపాలెం హాస్టల్ 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని అన్నారు. హైదరాబాద్ సమీపంలో అభివృద్ధి చేస్తున్న ఫోర్త్ సీటీ లో పిల్లలకు నైపుణ్యం నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్న పేద పిల్లలను మణి రత్నాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. పిల్లలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. పాఠశాలలో 3 కంప్యూటర్ ట్రైనింగ్ ట్యూటర్ లను నియమించేందుకు 3 లక్షల నిధులు మంత్రి మంజూరు చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్ తో పాటు పాఠశాలకు ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని అన్నారు. లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తుందని, ఇందులో భాగంగా జూనియర్ కళాశాలను 5 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రివర్యులు ఆదేశించారని, డిసెంబర్ చివరి నాటికి పాఠశాల ఎదురుగా జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తామని అన్నారు.
ప్రస్తుత స్కూల్ లో 177 మంది విద్యార్థులు 10వ తరగతీ చదువుతున్నారని, ఇక్కడ జూనియర్ కళాశాల రావడం చాలా సంతోషకరమని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా వచ్చేందుకు ఆడపిల్లలకు దోహదపడేలా మంత్రివర్యులు ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని అన్నారు. చదువు మించిన ఆస్తి మరొకటి లేదని, చదువు ఉంటే జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. పీఎం శ్రీ క్రింద ఈ పాఠశాలను ఎంపిక చేసి ల్యాబ్, ఏఐ టూల్స్ ద్వారా విద్యా బోధన వంటి అనేక సౌకర్యాలను కల్పించామని, పిల్లలు ఈ సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువు కోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 75 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు సైకిళ్లను అందజేసి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ స్కూల్ ఆవరణలో సైకిల్ నడిపి పిల్లల్లో ఉత్సాహం నింపారు.
ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్.!

**అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధానకార్యదర్శి బొల్లారం సదయ్య**



హనుమకొండ, జూలై 31(వృదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు, వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ చేయించి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. అనేక కారణాల వల్ల హామీల అమలు కొంత ఆలస్యమైందని అందుకు కిషంతవ్యులమని చెప్పారు. ఆర్థిక పరమైన విషయాలు, ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించటం, కమిటీలో ఏకాభిప్రాయం రావటం ఇలాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవటం వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు.
ప్రస్తుతం చేస్తున్న ఇన్సూరెన్స్ కు అదనంగా సహజ మరణం వర్తించేలా మరో ప్రత్యేక పాలసీ కూడా చేసేందుకు సంకల్పిస్తామని అందుకోసం కమిటీలో చర్చించి ప్రకటన చేస్తామని చెప్పారు.ఒకరిద్దరు సభ్యత్వం లేని వ్యక్తులు తమ కమిటీపై బురదజల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను తాము పట్టించుకోబోమని, హద్దు దాటి ప్రవర్తిస్తే వారికి కర్రుకాల్చివాత పెట్టేందుకు అందరూ కలసిరావాలని కోరారు.గౌరవ సభ్యులకు ఇన్సూరెన్స్ అందించేందుకోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, గౌరవ సభ్యులకు మేలు చేసే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి లక్ష్మన్ రావు సభ్యులకు పాలసీ వివరాలను తెలియజేశారు.పలువురు సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల బాధ్యులు గాడిపెల్లి మధు,వల్లాల వెంకటరమణ, కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, కోరుకొప్పుల నరేందర్, మట్ట దుర్గాప్రసాద్, గడ్డం కేశవమూర్తి, బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, సంగోజు రవి, రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్ రావు, రవి, రాజేందర్, మెండు రవీందర్, షఫీ, నాగరాజు, చెరుకు వేణుప్రసాద్, బండి పర్వతాలు, విజయ్ కుమార్, హరి,శ్రీధర్, సాల్మన్, వేముల సదానందం, కక్కెర్ల అనిల్ కుమార్, దాసరి ధనుంజయ్, పాషా, ప్రసాదరెడ్డి, రాజు,ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, పొడిచెట్టి విష్ణువర్ధన్, బూర్ల నరేందర్, వలిశెట్టి సుధాకర్, వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా, బాలవారి విజయ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూలై 31 (వృదయం ప్రతినిధి) గొల్లపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు గొల్లపల్లి మండల తహసిల్దార్ పరంధన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులుగా జిల్లా వాసి ముచ్చర్ల దినకర్ రావు



నాగర్ కర్నూల్ జూలై 31(వృదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులుగా నాగర్ కర్నూల్ జిల్లా వాసి సీనియర్ పాత్రికేయులు, వెన్నెల, కంజీర సాహిత్య అకాడమీ అధ్యక్షులు, నంది అవార్డు గ్రహీత ముచ్చర్ల దినకర్ రావుకు భాషా సంస్కృతిక శాఖ సలహాదారు కమిటీ సభ్యులుగా చోటు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక దురాచారాలు మరియు చెడు అంశాలపై చర్చించడానికి మరియు సంస్కృతి, కళ మరియు సాహిత్యం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వాటిని ఎదుర్కోవడానికి ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించడానికి కమిటీ చైర్మన్ కోదండరామ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పనిచేయనున్నారు. ప్రభుత్వం ఇరవై (20) మంది పండితులు, ప్రముఖ కళాకారులు మరియు సాహిత్య ప్రముఖులతో ఒక సలహా కమిటీని ఏర్పాటు చేసింది.అందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ముచ్చర్ల దినకర్ రావుకు చోటు కల్పించడంపై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముచ్చర్ల దినకర్ రావు,మీడియా అక్రిడిటేషన్ జిల్లా కమిటి సభ్యులుగా పనిచేశారు.ఆయన1997 నుండి నాగర్ కర్నూల్ పట్టణంలో ఆంధ్రభూమి, నమస్తే తెలంగాణతో పాటు పలు పత్రికల్లో పనిచేస్తూనే స్థానిక చరిత్ర, సంస్కృతి తెలంగాణ సంప్రదాయాలను వర్తమాన సమాజానికి అందించే ప్రయత్నంలో భాగంగా ప్రప్రథమంగా కవితాకళానిధి శ్రీకపిలవాయి లింగమూర్తి జీవనచిత్రం రూపొందించి 03.05.2012న రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు. ఈ డాక్యుమెంటరికి 2011 సంవత్సరానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ ద్వితీయ నంది అవార్డు దక్కింది. 2018లో పెబ్బేరు వాస్తవ్యులైన డా. శ్రీ నారాయణ రెడ్డి సమకాలీకులు డా?వల్లపురెడ్డి బుచ్చారెడ్డి గారి మీద వారి సంపద్వంతమైన తెలుగు భాషా సాహిత్యాన్ని తెలియచెప్పేందుకు డాక్యుమెంటరి రూపొందించి సాహితి రంగంలో వారి కృషిని భవిష్యత్ తరాల కోసం భద్రపరిచి, అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 100 సం.ల చరిత్రను భవిషత్తు తరానికి తెలపడం కోసం జిల్లా అంతా దాదాపు వేల కిలో మీటర్లు ప్రయాణం చేసి పాలమూరు దర్శనం పేరిట వీడియో డాక్యుమెంటరీని రూపొందించారు.
అలాగే వెన్నెల సాహిత్య అకాడమి, తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో వరుసగా దాదాపు 14 పుస్తకాలు ప్రచురించి, 3 డాక్యుమెంటరీలతో పాటు అడియో క్యాసెట్ రూపొందించి, వివిధ అంశాలపై అనుభవం కలిగిన నాగర్ కర్నూల్ జిల్లా వాసి అయిన ముచ్చర్ల దినకర్ రావు కు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా సంస్కృతి శాఖ సలహాదారుల కమిటీ సభ్యుడిగా చోటు కల్పించడంతో నాగర్ కర్నూల్ జిల్లా కవులు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్‌లు దోహదం

**– తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష బిస్త్**




హనుమకొండ, జూలై 31(వృదయం జిల్లా ప్రతినిధి) : పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకుగా పోలీస్ డ్యూటీ మీట్‌లు ఎంతగానో దొహదపడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ .అభిలాష్ బిస్త్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా ఎర్పాటు రెండవ తెలంగా పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరక్టర్ అభిలాష్ బిస్త్, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ ఈ డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. గురువారం నుండి మూడు రోజుల పాటు జరగన్న ఈ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్‌టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకుపైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్క్వాడ్, ప్రోఫెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా ఈ పోటీల్లో పాల్గోన్న పోలీస్ అధికారులు నిర్వహించిన అనంతరం క్రీడాలో ముఖ్య అతిధి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో ఈ పోటీల్లో పాల్గోన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో నిలువడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తూన్నానని చెప్పారు. మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాతూ వరంగల్‌లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్‌గా తెలంగాణ ఘనత సాధించిందని, ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్‌కుమార్, షేఖ్ సలీమా, రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఖుతుబోద్దీన్



మెట్ పల్లి జూలై 31 (వృదయం విలేఖరి) మెట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి కుమార్తె వివాహం మెట్పల్లి పట్టణ విఆర్ఎమ్ గార్డెన్లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేయగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి ఢిల్లీ వర్సిటీలో సీటు!



హనుమకొండ, జూలై 31(వృదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎ చదువుకున్న ఎల్ల బోయిన నవీన్ కుమార్ కు ఢిల్లీ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంఎ రాజనీతి శాస్త్రంలో సీటు పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు విభాగాధిపతి సంజీవ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ విజయకుమార్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తి వంతం...

**పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల జూలై 31 (వృదయం ప్రతినిధి) విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ చంద్రయ్య హెడ్ కానిస్టేబుల్ ఎండి అహ్మద్ పాషా లను శాలువా పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తి వంతంగా నిలుస్తాయని తెలిపారు సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని పదవీ విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ చంద్రయ్య హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# 120 మైక్రాల కన్నా మందమున్న ప్లాస్టిక్ కవర్ నిషేధం...

## పట్టణ ప్రజలు వ్యాపారస్తులు సహకరించాలి... మున్సిపల్ కమిషనర్ రవీందర్





కోరుట్ల జూలై 31 (వుదయం ప్రతినిధి) కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని వ్యాపార దుకాణ యజమానులకు తెలిపే విషయం పట్టణంలో తేదీ 1 8 2025 నుండి 120 మైక్రాల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడం నిషేధించడం అనేది కావున తేదీ 1 8 2025 నుండి ప్లాస్టిక్ వినియోగించిన దుకాణాలపై ఐదువేల రూపాయల నుండి 25వేల రూపాయల వరకు జరిమానా విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడునని మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు పట్టణంలోని మహిళా సంఘ సభ్యులు కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి బట్ట సంచులు వినియోగిస్తున్నారు కావున పట్టణంలో తేదీ 1 8 2025 నుండి ప్లాస్టిక్ వాడకం నిషేధం పట్టణ ప్రజలు వ్యాపారస్తులు అందరూ సహకరించాలని పట్టణాన్ని స్వచ్ఛ కోరట్లగా మార్చేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ కోరారు

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి

**మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**



బెల్లంపల్లి, జులై31 (వుదయం ప్రతినిధి) బీఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు.

గురువారం చిన్నయ్య అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి బీఆరెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన అనేక పథకాలను రేవంత్ ప్రభుత్వం నీరుగార్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైన వ్యతిరేఖత మొదలయ్యిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల అండతో బీఆరెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది మన బీఆరెస్ పార్టీ ప్రభుత్వమేనని, ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతీ ఒక్కరికీ రానున్న కాలంలో పార్టీ వరంగా మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



మెట్ పల్లి జూలై 31 (వుదయం విలేఖరి) మేట్ పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి కూతురి వివాహం మేట్ పల్లి పట్టణ విఆర్ఎం గార్డెన్స్ లో జరగగా అట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తోపాటు బీజేపీ మేట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ బీజేపీ మేట్ పల్లి మండలం అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేఓకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం..


కోరుట్ల జూలై 31 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డుల మంజూరు చేయలేదని కనీసం దరఖాస్తు స్వీకరణ కూడా చేపట్టలేదన్నారు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గానికి 11 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు మరో 14 వేల మంది పేర్లను రేషన్ కార్డులలో నూతనంగా యాడ్ చేయడం జరిగిందన్నారు గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల అందజేయడం జరుగుతుందన్నారు నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు నిరుద్యోగ యువకులకు ఇప్పటివరకు 60 వేల మందికి ఉద్యోగం ఇవ్వడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో రైతు రుణమాఫీ చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యాధిలోనే రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అలాగే 9 రోజుల వ్యవధిలో 9కోట్ల రూపాయల రైతు భరోసా అందజేసిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు ప్రతిపక్షాలు దీని రాద్ధాంతం చేయడం తగదన్నారు బీసీ కులగనన ఎస్సి ఎబిసి వర్గీకరణ కు ప్రతిపక్షాలు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు గత బి ఆర్ ఎస్ పార్టీ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవి దళితునికి ఇచ్చిన తెచ్చి తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు సామాన్య కార్యకర్త అయిన నేను నేడు మంత్రిగా అయ్యానంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని పిసిసి అధ్యక్షున్ని చేసిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు ఇలాంటి అవకాశాలు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే వస్తాయని మరీ ఇతర పార్టీలోనూ ఇలాంటి గుర్తింపు లభించదన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పనిచేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తామన్నారు స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం అన్నారు ప్రస్తుతం వారి తనయులు జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లు అధికారం లేకపోయినా ప్రజాభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు తండ్రికి తగ్గ తనయులుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కొత్త పాలకవర్గంతో శక్తివంతమైన ముందడుగు

## పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా, జూలై 31 (వుదయం) ప్రతినిధి:పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధి దిశగా కీలక ముందడుగు వేసింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆలయానికి నూతన పాలకవర్గాన్ని నియమించింది.



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆలయ చైర్మన్‌గా చీకట్ల మొండయ్య బాధ్యతలు చేపట్టగా, సభ్యులుగా జంగం కొమురయ్య, కోదాటి మనోహర్రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, నాగపురి రవి గౌడ్, తీర్థాల రాజారం, వీరవేని రవి, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంటా రమేష్, సామల యమునలను నియమించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు, ఆలయ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. భక్తులకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరు పొందిందని గుర్తుచేశారు. ఆలయ ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు ఈ పాలకవర్గం దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓదెల, సుల్తానాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ ఆగస్టు 6న రవీంద్రభారతిలో రాజ్యాంగ రక్షణకు గద్దర్ చూపిన మార్గంలో ముందడుగు

పెద్దపల్లి జిల్లా , జూలై 31 (వుదయం) ప్రతినిధి:జీవితాంతం ప్రజల కోసం పాటలు పాడుతూ, ప్రజాస్వామిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజాయుద్ధ గాయకుడు గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ 2025 ఆగస్టు 6న హైదరాబాద్ రవీంద్రభారతిలో మధ్యాహ్నం 2 గంటలకు జరగనుంది. ఈ కార్యక్రమాన్ని గద్దర్ ఫౌండేషన్ ఆహ్వానిస్తోంది. సాంఘిక, ఆర్థిక అసమానతలు పోవాలని, ప్రకృతి వనరులపై అందరికీ సమాన హక్కులు ఉండాలని, మనుషులందరూ సమానులనే భావనతో గద్దర్ నినాదాలు చేసినట్లు అభిమానులు గుర్తు చేస్తున్నారు. ప్రజల ఆత్మగౌరవ పతాకంగా నిలిచిన ఆయన సేవలను స్మరించేందుకు ఈ సభ జరుగుతోంది. ఈ వర్ధంతి సభకు ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షత వహించనున్నారు. సభలో ప్రజా ప్రతినిధులు, సినీ ప్రముఖులు, మేధావులు, రచయితలు, కళాకారులు, ప్రజా సంఘాల నేతలు, తెలంగాణ ఉద్యమకారులు, పాత్రికేయులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని గద్దర్ సేవలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయనున్నారు. ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ హక్కులు దెబ్బతింటున్న నేపథ్యంలో గద్దర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని "రాజ్యాంగాన్ని కాపాడుకుందా" మరియు "సే నో టు డ్రగ్స్" అనే నాటకాలు ప్రదర్శించనున్నారు. అలాగే గద్దర్ రచించిన పాటలలోంచి సామాజిక, ఆర్థిక అసమానతలపై పోరాట నినాదంగా నిలిచిన గీతాల ప్రదర్శన ఉంటుంది. గద్దర్ సమగ్ర సాహిత్య ప్రచురణ లక్ష్యంగా "మా పల్లె" మరియు "ప్రతి పాటకు ఒక కథ ఉంది" పుస్తకాలు విడుదల చేయనున్నారు. అలాగే గద్దర్ జీవితపు విలువలు, ఆయన ఆశయాలను ప్రతిబింబించేలా అనేక రచయితలు, కళాకారులు రచించిన "గద్దర్ యాదిలో పాలధార పాట" పేరుతో మరో ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా గద్దర్ అభిమానులు, ప్రజాపక్ష శక్తులు, కళాకారులు, విద్యార్థులు, యువత సభకు హాజరై విజయవంతం చేయాలని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్యకిరణ్ పిలుపునిచ్చారు.






# రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలి

**మంత్రి వాకిటి శ్రీ హరి**



అలంపూర్ జూలై 31 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారమై వారు సుఖసంతోషాలతో జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరింత శక్తి, సామర్థ్యం కలగాలని శ్రీ జోగులాంబ అమ్మవారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం సాయంత్రం కుటుంబ సమేతంగా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర అభిషేకం కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మంత్రి శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి నిత్య అన్నదాన సత్రమును ప్రసాద్ స్కీం భవనంలో పూజలో పాల్గొన్నారు. అంతకు ముందు హరిత హెూటల్‌లో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, ఆర్డీవో అలివేలు, అలంపూర్ తాసిల్దార్ మంజుల, ఈ.ఓ పురేందర్, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోలో తెలిపిన గౌరవ వేతనం ఇవ్వాలి

**క్వింటాకు 300/- కమిషన్ పెంచాలి**
**రేషన్ డీలర్ల వైస్ ప్రెసిడెంట్ కురువ రాములు**



అలంపూర్ జూలై 31 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో తెల్పిన విధంగా రేషన్ డీలర్ల గౌరవ వేతనం రూ. 5వేలు, క్వింటాకు కమిషన్ 300/- ఇవ్వాలని జిల్లా వైస్ ప్రెసిడెంట్ కురువ రాములు తెలిపారు. తెలంగాణలోని 17300 మంది చౌక ధర దుకాణ డీలర్ల రాష్ట్ర నాయకుడు నాయకోటి రాజు ని ముఖ్యమంత్రితో చర్చలకు ప్రభుత్వం పిలిచిన సందర్భంగా ఎన్నికలప్పుడు మ్యానిఫెస్టోలో పొందు పరిచిన హామీలైన డీలర్ల యొక్క గౌరవేతనం 5వేలు, క్వింటాలుకు కమిషన్ 300 రూపాయలు, ఇన్సూరెన్స్ సౌకర్యం, శాశ్వత ఆర్వరేషన్, దహన సంస్కారాలకు డీలర్ చనిపోతే లక్ష రూపాయలు, గోదాముల దగ్గర ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జిలను ఏర్పాటు చేసే విధంగా అన్ని కోరికలు తీర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు మార్చాలని భగవంతుడు శ్రీ సంజీవరాయుడు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు చేసి, వేడుకున్నాడు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ



గద్వాల జూలై 31 (వుదయం ప్రతినిధి) శ్రావణ మాస శుభ ముహూర్తాల సందర్భంగా జోగులాంబ ఆలయంలో బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవారిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ నడిగడ్డ ప్రజలు, రైతులు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ,ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలంగా ఉండేలా బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవారిని ఆకాంక్షించారు. సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వచనాలు పొందటం జరిగింది. అంతకు ముందు దేవాలయ అర్చకులు, కమీటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగత పలికి, ఆలయ కమీటీ చైర్మెన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి కమీటీ సభ్యులతో కలిసి జ్ఞాపక బహుకరించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్ట మహిళా జిల్లా అధ్యక్షురాలు నాగ శిరోమణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాచర్ల వరలక్ష్మి గౌడ్, బల్గేర నారాయణ రెడ్డి, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, జమ్మిచేడు ఆనంద్, డి.ఆర్.శ్రీధర్, ఎస్.కృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమలేష్, రాఘవేంద్ర, అశోక్, అయ్యప్ప, తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

# పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి...

## రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి... రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంత






జగిత్యాల జూలై 31 (వుదయం ప్రతినిధి) రీ సర్వే చేసిన పట్టదారుల వివరాలు పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి (గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీ-సర్వే) పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు జగిత్యాల కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఆర్డీవో మధుసూదన్ ఏడి ఎస్ అండ్ ఎల్ ఆర్ ఎస్ బీర్పూర్ తహశీల్దార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు బీర్పూర్ మండలం కొమనపల్లి (గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే) కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు రీ సర్వే చేసిన పట్టదారుల వివరాలు పహానీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ సర్వే సిబ్బంది ఫీల్డ్ వెళ్లి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని ఇందుకు బాధ్యతాయుతంగా పని చేయాలని కమిషనర్ ఆదేశించారు నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు

# పేద ప్రజలకు 44వ డివిజన్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ

ఖమ్మం జూలై 31(వుదయం ప్రతినిధి): జూలై 29 2025 స్థానిక ఖమ్మం కార్పొరేషన్44 డివిజన్లో 60 కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. 44వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ పాలేపు విజయ వెంకటరమణ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను పేద ప్రజలకు అందించడం జరిగింది ఈ సందర్భంగా విజయ కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తుమ్మల నాగేశ్వరరావు గారికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం వలన ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేశారు. డివిజన్లో మరికొందరికి త్వరలో రెండో విడతగా పేద ప్రజలకు అందజేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు కాంగ్రెస్ డివిజన్ నాయకులు ప్రజలు డివిజన్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక ఆదేశంగా రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తూ డివిజన్ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు భట్టి విక్రమార్క శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఈ సందర్భంగా చేయటం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు అన్నారు

# నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవ సంబరాలు ఆగస్టు 7, 8, 9, 10

ఖమ్మం జూలై 31(వుదయం ప్రతినిధి): నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు 7, 8, 9, 10 తేదీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. ఖమ్మం జిల్లా కళారంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ స్థాయిలో ఒక మూడు భిన్నమార్గాలలో ప్రయాణం చేసే కళా సంస్థలు ఒకేచోట ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా ఖమ్మం కళాభిమానులను గత 8 సంవత్సరాలుగా పంచు వెన్నెల్లో పరవశింపజేస్తున్న అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ (ఆర్ట్స్) ఖమ్మం కళా పరిషత్, ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీలు అవిశ్రాంత శ్రామికులు అనడంలో అతిశయోక్తి లేదు.నెల నెలా వెన్నెల 2007లో రంగస్థల వేదిక ఒకటి ఏర్పాటు చేయాలని అనేక మంది కళాపోషకులు, కళాకారులు, కళాభిమానులు, మేధావులు మేధో మధనం చేసి దానికి మన ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం కేంద్రంగా నడపాలని నాటి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అప్పటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. ఎస్. కుమార్, కె. దేవేంద్రలు భుజానికెత్తుకుని జిల్లా కమిటీ సభ్యుల సహకారంతో భక్తరామదాసు కళాక్షేత్రంలో కనీస సౌకర్యాలు కూడా లేని అత్యంత దయనీయమైన పరిస్థితులలో తమశక్తికి మించి ఆర్థిక భారంతో కొన్ని నెలల పాటు ప్రయాణించి ఆగిపోవాల్సొచ్చింది.ఖమ్మం కళా రంగంలో లెజెండ్స్ రంగస్థల, సినిమా ఇలా రెండింటినీ సమన్వయం చేసి ఖమ్మం కళా రంగంలో పెద్దదిక్కుగా అండగా నిలుస్తూ కళాకారులను ఆదుకుంటూ దారి చూపుతున్న ఖమ్మం కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు వి.వి. అప్పారావు, డాక్టర్ నాగబత్తిని రవిల ఆధ్వర్యంలో ఆగిపోయిన వెన్నెలను మళ్ళీ వెలిగించారు. అధిక మొత్తంలో ఆర్థికభారం మోస్తూ నడిపించారు. ప్రేక్షకాదరణ లేక కార్యకర్తల బలం లేక వారు కూడా ఆగిపోయిన పరిస్థితి.ఇట్టి నేపథ్యంలో మెప్పుకోసంకాదు, మార్పు కోసం, రేపటి మంచి కోసం అనే నినాదాలతో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళాసాంస్కృతిక సంస్థ (ఆర్ట్స్)ను 2015లో ఏర్పాటుచేసి అధ్యక్ష కార్యదర్శులుగా పన్నాల మధుసూధన్రెడ్డి, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్లు నెల నెలా వెన్నెలలో ప్రజానాట్యమండలి, ఖమ్మం కళాపరిషత్లను సమన్వయం చేసి వారి సహకారంతో త్రివేణీ సంఘమంలాగా ఆర్థిక లోటు లేకుండా ఖమ్మం కళాపరిషత్ చూస్తుండగా, కార్యక్రమ నిర్వాహణలో మెరికల్లాంటి కార్యకర్తల బలం కలిగిన ప్రజానాట్యమండలి సహకారంతో నడుస్తుండగా మధు సూదన్రెడ్డి మరణానంతరం ఆ స్థానంలో మోటమర్రి జగన్మోహన్రావుని అధ్యక్షులుగా తీసుకోవడం జరిగింది. ఒక కరోనా సమయంలో మినహాయిస్తే ఏ నెలకూడా ఆగకుండా 119 నాటిక ప్రదర్శనలు 96 నెలలపాటు నిర్వహించిన సంగతి మీ అందరికీ విధితమే. వీటితో పాటు ఒక ఐదు నెలలుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం దాశరథి థియేటర్ హైదరాబాద్ వారి సహకారంతో లఘు చిత్రాల ప్రదర్శన కూడా అదనంగా నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న అన్ని రకాల కళారూపాలను ప్రతి నెల ఏదో ఒక ప్రక్రియకు అంటే కూచిపూడి, జానపదం, భరతనాట్యం అంతరించిపోతున్న ఒగ్గుకథ, ఆది జాంబవుని కథ, జాంబవ పురాణం కళారీతుల్ని ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తూ అన్ని రకాల గాయనీ గాయకులను ప్రోత్సహిస్తూసభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు.

పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము.సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు.పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము. గత సంవత్సరం మూడు రోజుల పాటు నిర్వహించాము. ఈ సంవత్సరం ఆగష్టు 7, 8, 9, 10 తేదీలలో నిర్వహించబోతున్నాము. ఈ పరిషత్ నిర్వహణ చాలా ఖర్చు, శ్రమతో కూడుకున్నది. దీనికి ప్రత్యేకంగా మరికొంతమంది పెద్దలను కలుపుకొని పరిషత్ నెల నెలా వెన్నెల చీఫ్ ప్యాట్రన్స్ డా. నాగబత్తిని రవి, మొగిలి శ్రీనివాసరెడ్డి, కురువెళ్ళ ప్రవీణ్, డా. వేల్పుల విజేత, తుళ్ళూరి కోటేశ్వరరావు, బైరు హరినాథబాబులు ఈ నాటిక పోటీలను విజయవంతానికై గొప్ప సహకారం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి విశాల హృదయంతో ప్రతి నెలా నెల నెలా వెన్నెల ప్రేక్షకులకు తేనీటి విందుని మరియు ఈ పరిషత్ సందర్భంగా కళాకారులు, కార్యకర్తలకు భోజనం, వసతి సౌకర్యాలను కల్పిస్తూ తమ కళా హృదయాన్ని చాటుకున్నారు.నిర్వాహక టీం అద్భుతమైన ఇతివృత్తాలతోకూడిన నాటికలను ఎంపిక చేస్తూ ఖమ్మం (ప్రేక్షకులకు కనువిందు చేస్తూ ఆలోచింపజేస్తూ ముందుకు సాగుతన్నది. ఖమ్మం రాజకీయ, వ్యాపార, సినీ, వివిధ రంగాలకు చ:టెందిన ఎందరో మహానుభావులు తమ సహాయ సహకారాలు ఆర్థికంగా, హార్థికంగా అందిస్తూ పెద్ద మనస్సు చేసుకొని మన ఖమ్మం గుమ్మాన్ని కళల గుమ్మంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్న అందరికీ ఇంతటి విజయానికి వెలకట్టలేని ప్రోత్సాహం అందిస్తున్న ప్రేక్షకులకు హృదయపూర్వక వెన్నెలాభివందనాలు తెల్పుకుంటున్నాము. ఈ ప్రెస్మీట్లో నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కొత్తూరు దేవేంద్ర, చీఫ్ ప్యాట్రన్స్ డా. నాగబత్తిని రవి, కురువెళ్ళ ప్రవీణ్, డా. వేల్పుల విజేత, వేముల సదానంద్, నందిగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వార్షికోత్సవ సంచికను నిర్వాహకులు విడుదలచేశారు.

# నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కావాలా వద్దా?

### కవిత కి ప్రజల తరపున సూటి ప్రశ్న..?
### ౹ప్రాజెక్టుపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవి
### ౹రైతుల ఆశలపై నీళ్లు చల్లే ప్రయత్నం.



నారాయణపేట టౌన్ జూలై 31(వుదయం ప్రతినిధి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల సాగునీటి పథకంపై రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భాధ్యత రహితంగా మాట్లాడారని, ఈ ప్రాంత రైతుల ఆశయం పై నీళ్లు చాల్లే ప్రయత్నం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కవిత పై అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హక్కులు, నీళు –నిధులు–నియామకాలు లక్ష్యంగా తెచ్చామని చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత నేడు నారాయణపేట జిల్లా కనుకుర్తి గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రాజెక్టు పై రైతులను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేశారన్నారు.ఇది చాలా బాధాకరమన్నారు.ఎన్నో దశబ్దాలుగాఈ ప్రాంత రైతుల సాగు నీటి కోసం ఎదురుచూస్తూ ప్రాజెక్ట కోసం ఈ ప్రాంత మేధావులు,రైతులు,అన్ని వర్గాల ప్రజలు నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం సంవత్సరాల తరబడి పోరాటం చేశారని, ఇలాంటి ప్రాజెక్టు పై ఎమ్మెల్సీ కవిత అసత్యారోపణలతో విమర్శించడం బాధ్యతారహిత చర్య అన్నారు.ప్రాజెక్టు పూర్తైతే నారాయణపేట,మక్తల్, కొడంగల్ నియోజకవర్గాల్లోని వేల ఎకరాల భూములకు సాగునీరు లభించనుంది.ఉట్కూర్–పెరపళ్ల–కానుకుర్తి రిజర్వాయర్ల ద్వారా చెరువుల గొలుసు నింపే పథకం ఇది.భూసేకరణ బాధితులకు చరిత్రలో ఎప్పుడూ లేనంత వేగంగా నష్ట పరిహారం అందించడం జరుగుతుందన్నారు.ఎవరూ బలవంతంగా భూములు ఇవ్వడం లేదని, కోర్టు మార్గం కూడా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. మీరు ఈ ప్రాంతం అభివృద్ధి కావాలనుకుంటున్నారా? సాగునీరు కావాలనుకుంటున్నారా? లేదంటే రాజకీయ విమర్శలతో మళ్ళీ చీకటి రోజులకు వెళ్లాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

ప్రాజెక్టు పై అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తూ అమాయక రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ రాజకీయం చేయడం మానుకోవాలన్నారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కాలువల నిర్మాణం చేయకుండానే నీళ్లు ఇస్తామని, ఉగాది కి ఆ నీళ్లు తో నే పచ్చడి తాగుదామని అప్పటి మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి రైతులను మోసం చేస్తే ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. గత 20 ఏళ్ల నుండి ఈ ప్రాంత అభివృద్ధి కి ప్రజల సంక్షేమనికి తన సామాజిక సేవలతో ఓ ఆశయం తో పనిచేస్తూ,నేడు రైతుల గొంతుకగా ఉన్న కుంభం.శివకుమార్ రెడ్డి వారి భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారన్నారు.అలాంటి వ్యక్తి పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చే ప్రతి రైతుకు తగిన నష్టపరిహారం, కుటుంబాల బాగుపడేలా అన్ని విధాలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి ల నేతృత్వంలో ఇది రైతుల కలల ప్రాజెక్టుగా మారనుంది.

మా ఒకటే అభ్యర్థన ఈ ప్రాంత రైతులు, ప్రజల చిరకాల ప్రాజెక్టుపై బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయకుండా, నిజాలను గౌరవించండి. రాజకీయ విమర్శలు పక్కనబెట్టి, ప్రజల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీం,దామరగిద్ద మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఈ దప్ప, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎండి. గౌస్, దామరగిద్ద మండల నాయకులు శ్రీనివాస్, శరణ్ నాయక్, ఖాజా,లక్ష్మణ్, అనంద్, బస్వరాజ్, శంకర్,బోయ శరణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి...

### పదేళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరింది...
### 21 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి...
### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జూలై 31 (వుదయం ప్రతినిధి) గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు గురువారం ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో పోచమ్మ ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు అదే విధంగా 21 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కార్డు రాని వారు మీ సేవాలో కానీ లేదంటే ప్రజా పాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ బియ్యం నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్ బీసీ వెల్ఫేర్ అధికారి సునీత డిఎస్ఓ జితేందర్ రెడ్డి మండల తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి...
### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





జగిత్యాల జూలై 31 (వుదయం ప్రతినిధి) రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టు పక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు గురువారం జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు ఓపి సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘన సన్మానం



జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి) కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన జామా మసీద్ మాజీ అధ్యక్షులు ఇర్షాద్ అహ్మద్ ను గురువారం జామా మస్జిద్ పాలకవర్గం మస్జిద్ ఆవరణలో ఘనంగా శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షుడు గయాజ్ ఖాన్, ఉపాధ్యక్షులు తాజోద్దీన్, సభ్యులు జునేత్ ఖాన్ మెహబూబ్ అస్మత్ హైదర్, ముబీన్, హైదర్ అఫ్జల్ వలి ముసేఫ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సందర్శన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్




కోరుట్ల జూలై 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పాలిటెక్నిక్ కళాశాలను గురువారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత ప్రభుత్వం ఉన్న సమయంలో విద్యార్థులను హైదరాబాద్ లో గల టీ–హబ్ వి–హబ్ సందర్శనకు తీసుకెళ్లామని ఈసారి కూడా హైదరాబాద్ టి–హబ్ విసిట్ కు మెట్ పల్లి కోరుట్ల డిగ్రీ కాలేజ్ ల నుండి వందమంది విద్యార్థులను సందర్శన కోసం తీసుకు వెళ్తున్నామని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రాణించాలని తెలిపారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు విద్యార్థులకు బస్ ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే కి వివరించగా జగిత్యాల ఆర్ఎం తో మాట్లాడి అక్కడ బస్సు ఆపి విద్యార్థులకు సహకరించాలని తెలిపారు కళాశాల ప్రాంగణంలో చిన్నచిన్న మొక్కలు చెట్లు ఉండగా వాటిని తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ తో మాట్లాడారు కళాశాల ప్రాంగణంలో మద్యం సేవిస్తున్నారని విద్యార్థులు తెలియజేయగా కోరుట్ల ఎస్ఐ తో మాట్లాడి పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొలికి పోగు పిచ్చయ్య మురహరి మస్తాన్ రావు వర్ధంతి



దమ్మపేట,జూలై 31(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని ముష్టిబండ. మొద్దులగూడెం. గ్రామంలో అమరజీవులు సిపిఎం పార్టీ నాయకులు మొద్దులగూడెం గ్రామంలో పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ మురహరి మస్తాన్ రావు గారి 28. వ వర్ధంతి ముష్టిబండ గ్రామంలో పార్టీ నాయకులు అమరజీవి కొలిక్కిపోగు పిచ్చియ్య27. వ వర్ధంతి ముష్టిబండ గ్రామంలో పార్టీ నాయకులు అమరజీవి తంగేళ్లమూడి సత్యనారాయణ. సత్యాలు వ వర్ధంతి మండల పార్టీ గ్రామ శాఖ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముష్టి బండ గ్రామం లో తంగెళ్ళమూడిసత్యాలు. సత్యనారాయణ 12వ వర్ధంతి సభలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొట్టమొదట స్మారక స్తూపం వద్ద పార్టీ జెండాను జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు ఎగురవేశారు తంగెళ్ళమూడి చిత్రపటానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత జరిగిన సభలో కార్యదర్శి వర్గ సభ్యులు ముఖ్యఅతిథిగా కొక్కెర పార్టీ పుల్లయ్య గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే మహత్తరమైన సిద్ధాంతాన్ని మార్క్సిస్టు పార్టీని నమ్మి తన జీవితాంతం ఎర్రజెండాలు ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని ఘనంగా నివాళులర్పించారు ఆనాటి భూస్వాములు పెత్తందారులు జమీందారులు కు వారి ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజలు కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు తరఫున సత్యాలు గారు మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని ఘనంగా నివాళు లర్పించారు తంగిళ్ళముడి సత్యాలు గారు ఆదర్శ జీవితం గడిపారని గొప్ప మానవతావాది అని పార్టీ సభ్యులందరూ వారి ఆశయాలను సాధించినప్పుడే నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని అన్నారు

ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ. సిహెచ్ బ్రహ్మయ్య కూచిపూడి రవి ఎస్.కె నభీ. కొలిక్కి పోగు ప్రశాంత్ కొలికి పోగు సుమంత్ ఆరుకుట్ల రాంప్రసాద్ లక్ష్మన్న చీకటి లక్ష్మీనారాయణ జగన్నాథపు శ్రీనివాసరావు తంగెళ్ళమూడి రమేష్ మురహరి రఘు. నాగు చంద్రకళ. ప్రసాద్ కొలిగిపోగు పెద్దోడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అచ్యుతాపురం ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె





అశ్వారావుపేట, జూలై 31(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ విద్యార్థులతో నేరుగా ముఖాముఖి అయి వారి విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు పలువురు విద్యార్థుల చేత పాఠశాల బోర్డుపై ఇంగ్లీష్ పదాలను రాయించి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు అనంతరం పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి బాల బాలికలతో ముచ్చటించారు వారితో నేలపై కూర్చుని అక్షరాలు దిద్దించారు అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహారం వంటసరుకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు

# సంక్షేమ వసతి గృహాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

హైదరాబాద్,జూలై 31(వుదయం పతినిధి): జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో నడపబడుతున్న వసతి గృహాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పురుషోత్తంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ గృహంలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించడం, ప్రతి రోజు తప్పకుండా భోజనం పట్టికలో చూపిన విధంగా ఏ రోజు పెట్టవలసిన ఆహార పదార్థాలను ఆ రోజు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. వేడిగా వండిన పదార్థాలను మాత్రమే వడ్డించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. వసతి గృహ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని , అవకాశం ఉన్న చోట జామ, నిమ్మ, మునగ, పనస, కరివేప చెట్లను పెంచాలన్నారు.

## మాజీ ఎంపీ నామ, ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా ఖమ్మం నం దు నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ - ఎలైట్ ప్రారంభం

ఖమ్మం జూలై 31(వుదయం ప్రతినిధి): ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్‌సేల్–రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు లినామ నాగేశ్వరరావులి, ఎమ్మెల్సీ %ు% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లితాతా మధుసూదన్‌లి, మాజీ శాసనసభ్యులు లిసండ్ర వెంకట వీరయ్యలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ – ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ ఫార్మా డైరెక్టర్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి) ను అభినందించారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని రేగళ్ల కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్, ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## సమస్యలపై బీజేపీ కార్యకర్తల పోరాటం స్పందించిన కమిషనర్ కాటం భాస్కర్.



నర్సంపేట జూలై 31(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని పాత 21 వ వార్డ్ చింతల నరేందర్ ఇంటి సమీపంలో కొంత కాలం క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం గుంత తవ్వి అలాగే వదిలేశారు. ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగిస్తున్న నిత్యం విద్యార్థులు తిరిగే రోడ్డు ని చాలా ప్రమాదం గా మార్చారు. దీనిపై పాలకులు, అధికారులు చూసి చూడనట్టు వివరించడాన్ని బిజెపి కార్యకర్తలు తట్టుకోలేక జూలూరి మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్ మరి కొంతమంది బిజెపి కార్యకర్తలతో కలసి మున్సిపాలిటీ కమీషనర్ కాటం భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై కమీషనర్ వెంటనె స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్య ఉన్న ప్రాంతాన్ని మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తో సందర్శించి,
సంబంధిత అధికారులను వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించడం జరిగినది. కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజలు బిజెపి కార్యకర్తలను అభినందించారు.

## మున్సిపల్ అధికారుల చర్యలతో రోడ్డున పడుతున్న చిరు వ్యాపారుల కుటుంబాలు.

**నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయం వెంటనే చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి.**

**ఎం సిపిఐ %లి%యు%రి% నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 31.నర్సంపేటలో చిరు వ్యాపారులు రోడ్లకు ఇరువైపులా తమ జీవనాధారం కోసం ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నర్సంపేట మున్సిపల్ అధికారులు తొలగించడం అన్యాయమని వారికి వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని ఎంసిపిఐ %లి%యు%రి% నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. తను మాట్లాడుతూ నర్సంపేటలో చాలా ఏళ్లుగా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను చేసుకుంటున్నారని , ఇప్పుడు మున్సిపల్ అధికారులు వారి దుకాణ సముదాయాలు తొలగించి, వారి దుకాణ సామాగ్రిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని వెంటనే ఎవరి సామాగ్రిని వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. మున్సిపల్ అధికారుల తీరుతో వందలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వారికి తక్షణ ప్రత్యామ్నాయం చూపాలని బడా బాబుల విషయంలో కూడా ఇలాగే వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిగా రాంపెల్లి లింగమూర్తి.



నర్సంపేట జూలై 31(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం సోషల్ మీడియా ఇన్చార్జిగా రాంపల్లి లింగమూర్తిని నియమించినట్టు తెలియజేశారు. ఈ నియామక పత్రాన్ని అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జ్ రాంపెల్లి లింగమూర్తి కులబంధువులు, ఈ నియమకంకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాలు ఆవిష్కరించిన డాక్టర్ పి గోపాల్.



నర్సంపేట జూలై 31(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ పి గోపాల్ ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాలను వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లో ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాల హక్కుల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. బీసీలు అందరూ ఐక్యంగా ఉండి దేశం కోసం, మన హక్కుల కోసం పాటుపడాలన్నారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 7న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గుండు బాబ్జీ, చెన్నారావుపేట మండల నాయకులు మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కదారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.



కల్వకుర్తి జులై 31 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కిషన్ రావు ను గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాసరెడ్డి ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ వ్యవహారాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ గోవర్ధన్ జ్యోతి తదితరులు ఉన్నారు.

## పశువులను రహదారులపై వదిలితే కఠిన చర్యలు



జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి)
పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై తిష్ట వేస్తున్నాయని దానివల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలోని పశు యాజమానులు తమ పశువులపై శ్రద్ధ వహించి రోడ్లపై సంచారం చేయకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు అదే కాకా వాహనదారులు తమ ఫోర్ వీలర్ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయకూడదని దానివల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనదారులు సమాజంపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు పశువులు రహదారులపై సచరించకుండా చర్యలు చేపట్టే విధంగా మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్త లు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ పోలీస్ శాఖల సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎస్సై శశాంక్ ఉన్నారు

## కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం

జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా నియమితులైన మహాముత్తారం మండల్ పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ రాజారాం నాయక్ ను గురువారం కాటారం మండల ఫర్టిలైజర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్స్ పంపకాలు జరిపి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాటారం మండల ఫెర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్ మాట్లాడుతూ జాటోత్ రాజారాం నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండలం ఫెర్టిలైజర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి, కొత్త రాజేందర్, అల్లాడి చంద్రమౌళి, నిడిగొండ చెన్నకేశవ్, గట్టు రమేష్, సామ బాలచందర్, తోట కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు,

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా దండు రమేష్ నియామకం



జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి)
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన దండు రమేష్ నియమకమయ్యారు గురువారం హైద్రాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, వరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియామక పత్రాన్ని అందుకున్నారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పూల బొకే శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సంధర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎం జి, ఎన్, ఆర్, ఈ, జి, ఎస్, పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సక్రమంగా అమలయ్యేలా జిల్లా కలెక్టర్లు,ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు ఇతరసిబ్బందితో సమన్వయ పరుస్తూ,కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మెరుగయిన సేవలందించి తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు దండు రమేష్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో డి.సి.సి. జెనరల్ సెక్రటరీ కుంభం స్వప్న రెడ్డి. లివొన్న తిరుపతి రావు తాడిచెర్ల పి ఏ సి ఎస్ డైరెక్టర్, కాటారం మాజీ ఎంపిపి పంథకాని సమ్మయ్య.ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి. మాజీ వార్డ్ సభ్యులు ఆకుల శ్రీనివాస్. మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం. తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య,త్రిపైరనేని వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం అడ్డుకట్ట వేయరేం.?

జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి)
మహాదేవపూర్ మండలంలో అక్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్న అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి కాళేశ్వరంలో గోదావరిపై అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణం కావడంతో మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణ జరిగిన అనంతరం మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి ప్రజలకు రవాణా సౌకర్యం సులభం కావడంతో మహాదేవపూర్ కాళేశ్వరం గ్రామాలలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ఇదిలా ఉంటే మహాదేవపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన అక్రమ నిర్మాణ పనులు కొనసాగుతున్న అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ఆ ప్రాంతంలో నెలల తరబడి నిర్మాణ పనులు కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు గతంలో అధికారులు సెలవులకు వెళ్ళినప్పుడు అక్రమార్కులు అక్రమ నిర్మాణా పనులు కొనసాగించేవారని ప్రస్తుతం యథేచ్ఛగా అక్రమ కట్టడాలు నిర్మితం అవుతున్నాయి అనే చర్చలు జరుగుతున్నాయి ఈ విషయంపై మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కి వుదయం ప్రతినిధి వివరణ కోరగా గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఇలాంటి అనుమతులు ఇవ్వలేదని అక్రమంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిసి నోటీసులు ఇవ్వడం జరిగిందని సమాధానం ఇచ్చారు.

## విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు,
పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేను మీలాగే అంటూ విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనానికి ముందు ప్రార్ధన



జయశంకర్ భూపాలపల్లి జులై 31(వుదయం ప్రతినిధి)
నేను మీలాగే అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులతో ముచ్చటిస్తూ భూపాలపల్లి మండలం అజాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనానికి ముందు ప్రార్థనలో పాల్గొని భోజనం చేశారు గురువారం అజాంనగర్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్, పాఠశాల విద్యార్థులతో మమేకమై వారితో సంభాషించారు. భోజన సమయంలో విద్యార్థులతో కలిసి తినటమే కాక, భోజనానికి ముందు వారు చేసే ప్రార్థనలో కూడా కలెక్టర్ పాల్గొనడం ప్రత్యేకత సంతరించుకుంది. పిల్లలతో కలిసి ఉండటం తనకు ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై ఆసక్తిగా ప్రశ్నలు వేసి, వారికి మార్గదర్శకంగా మౌలిక సదుపాయాల మెరుగుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సువర్ణాక్షరాలతో లిఖించదగిన పథకం

**.. మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం జూలై 31(వుదయం ప్రతినిధి):
భారతదేశ చరిత్రలోనే లిఇందిరమ్మ ఇల్లు పథకంలి సువర్ణాక్షరాలతో లిఖించదగినదని ఖమ్మం నగరపాలక సంస్థ లిమేయర్ నీరజలి తెలిపారు.
ఖమ్మం నగరం లో లబ్ధిదారులకు లిఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ఇంటి ఇంటికి పంపిణీలి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న లిమేయర్ నీరజలి మాట్లాడుతూ లితుమ్మల నాగేశ్వరరావులి జిల్లా సమగ్ర అభివృద్ధి కాక రాష్ట్ర మొత్తం సాగునీటి తాగునీటి వనరుల కల్పనకు అవసరమైన అనేక పథకాలు మంజూరు చేయించారని, నిన్ననే రాష్ట్ర లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినిలి కలిసి జిల్లా సాగునీటి పథకాలపై చర్చించారని తెలిపారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావులి సూచనల మేరకు ఖమ్మం నగరంలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలు లిడ్రైనేజీ సమస్యలులి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. నగరంలో అర్హులందరికీ లిరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరులి చేశామని అలాగే లిసిఎం రిలీఫ్ ఫండ్‌లి చెక్కులు సకాలంలో ప్రభుత్వం నుంచి అందజేస్తున్నామని ఆమె వివరించారు. లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావులి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ అభివృద్ధి పథకాలు సకాలంలో అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ లివైస్ మేయర్ పాతిమ జోహార్‌లి
లి లిఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గలి లిఏ బ్లాక్‌లి లికాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్ట కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి ఓబీసీ సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్
నాయకులు కన్న%శీ% ప్రసన్న కృష్ణ, రమేష్ గౌడ్ గజ్జి సూర్యనారాయణ బెడదమ్ సత్యనారాయణ లక్కీ ఉపేందర్ బొమ్మ ఉదయ్ అరవపల్లి శివ గుంజకొండలు వల్లపు రమేష్, బొమ్మ నాగార్జున భరత్ వాసంశెట్టి చందాల రఘు పేరం అజయ్ మాలతి తాళ్లూరి రమాదేవి చల్లా శీను ధారావత్ శివకుమార్ పిల్లలు మరి సతీష్ లక్ష్మణ్ మంగా,సాదే శంకర దివ్య పిడుగు మల్లిఖార్జున్, పిడుగు ఉపేందర్,
రాంప్రసాద్%ం%వీరభద్రమ్
పిట్ట రెడ్డి గజ్జి శ్రీను
. సురేష్ నాగేశ్వరావు, నల్లపు శ్రీనివాసరావు బొమ్మగాని సైదులు జట్టబోయిన భద్రం బూరల మనోజ్ అరుణ్ సతీష్ పవన్ ఉపేందర్ రాంబాబు సంజయ్ అబ్బాస్
36 డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు, తూములూరి నరసింహారావు మాడిశెట్టి మదనమోహన్ గల్లా కృష్ణవేణి, రాకేష్ బ్రూస్ లీ మామిడాల శీను ఏనుగంటి శంకర్ దుగ్గి నరసింహారావు, ఎస్కే జాకీర్ రేగు లింగస్వామి సురేషు, నాగరాజు పాషా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## మచ్చలేని చర్మం పొందడానికి ఎర్రచందనం ఏ విధంగా ఉపయోగపడుతుంది?



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): మన దైనందిన జీవితంలో వివిధ రకాల చర్మ సమస్యలను ఎదుర్కొంటున్నాము. పొడి చర్మం, మొటిమలు లేదా మచ్చలు, పిగ్మెంటేషన్ మొదలైన కొన్ని సాధారణ సమస్యలు, మనకు చాలా ఇబ్బంది కలిగిస్తుంటాయి. ఫలితంగా, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాయని భావించి, మార్కెట్లో అందుబాటులో ఉన్న ప్రతి ఉత్పత్తిని ప్రయత్నించి భంగపడతాము. వీటిలో ఏ ఉత్పత్తి సహజమైనది, సురక్షితమైనది మరియు వ్యయాన్ని తగ్గించేవి కావు. ఆఖరికి ఇవి ఏ సమస్యను సహజంగా నివారించలేవు.ఎర్ర చందనం చర్మానికి ఏ విధంగా ప్రయోజనాలను చేకూరుస్తుంది?రక్త చందనంగా కూడా పిలిచే ఎర్ర చందనం అనేది మన పూర్వీకులు తమ దైనందిన సౌందర్య సంరక్షణకు ఉపయోగించిన ఒక ఆయుర్వేద మూలిక. దీనిని పేస్ట్ రూపంలో లేదా పొడి రూపంలో ఉపయోగించవచ్చు. సాధారణ గంధంతో పోలిస్తే ఎర్ర చందనం కొంత మూతకగా ఉంటుంది. ఇది ఏ రకమైన చర్మం కలిగినవారికైనా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇది మేనిఛాయను సమతులం చేసి, మచ్చలు మరియు పిగ్మెంటేషన్లను తొలగిస్తుంది. అంతేకాకుండా, ఎర్ర చందనంను తరచూ ఉపయోగిస్తే చర్మం కమలకుండా, తాజాగా ఉంటుంది.సమస్యలు లేని చర్మం కోసం ఎర్ర చందనంను ఎలా ఉపయోగించాలో చూద్దాం.మచ్చలేని చర్మం పొందడానికి ఎర్రచందనం ఏ విధంగా ఉపయోగపడుతుంది? 1. రోజ్ వాటర్ మరియు ఎర్ర చందనం ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి1 టేబుల్ స్పూన్ల రోజ్ వాటర్1 స్పూన్ తేనెపసుపు ఒక చిటికెడుతయారీ విధానం:ఈ మాస్కులోని చల్లదనాన్నిచ్చే గుణం ఉన్నందున, మొటిమలు మరియు మచ్చలు చికిత్సలో మీకు సహాయపడుతుంది. ఎర్ర చందనం పొడిని మరియు రోజ్ వాటర్ తో కలపండి. దానిలో తేనె, పసుపు వేసి బాగా కలపాలి. మీకు పసుపు అంటే అలెర్జీ అయితే, మీరు ఈ పదార్థాన్ని విడిచిపెట్టవచ్చు.ఈ మాస్కును, మీ ముఖం మీద లేదా ప్రభావిత ప్రాంతంలో రాసుకోండి. అది ఆరిపోయే వరకు అగి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తేడా మీరు గమనించేంత వరకు రోజూ దీనిని ఉపయోగించవచ్చు.2. నిమ్మ రసం మరియు ఎర్ర చందనం ప్యాక్కావలసిన పదార్థాలు1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడినిమ్మ రసం– కొన్ని చుక్కలుతయారీ విధానం:జిడ్డు చర్మం కలిగినవారికి ఈ మాస్కు బాగా పనిచేస్తుంది. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా చేసి, చర్మంపై సీబం ఉత్పత్తిని నియంత్రిస్తుంది.మీరు చేయవలసినదల్లా, ఎర్ర చందనం పొడి మరియు నిమ్మ రసం కలిపి ఒక మృదువైన పేస్ట్ తయారుచేయాలి. దీనిని శుభ్రపరుచుకున్న ముఖంపై రాసుకుని, 15–20 నిముషాల పాటు వదిలివేయాలి. బాగా ఆరిన తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. నిమ్మ రసం ఆమ్ల లక్షణాలను కలిగి ఉండటం వలన మీ చర్మం పొడిగా మారుతుంది. కనుక ముఖం కడుక్కున్నాక, జిడ్డు చర్మం వారికి సరిపడే మాయిశ్చరైజర్ ను రాసుకోండి. 3. బొప్పాయి మరియు ఎర్ర చందనం ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి2 ముగ్గిన బొప్పాయితయారీ విధానం:మృతచర్మకణాలను తొలగించడం ద్వారా చర్మం మెరిపించే లక్షణాలను బొప్పాయి మరియు ఎర్ర చందనం పొడి ప్యాక్ కలిగి ఉంది. చివరకు మీ చర్మం తాజాగా మరియు ఆరోగ్యకరంగా కనిపిస్తుంది.మొదట, బొప్పాయిని చిన్న ముక్కలుగా కట్ చేసి, పేస్ట్ చేయండి. ఎర్ర చందనం పొడికి, 2 టేబుల్ స్పూన్ల బొప్పాయి పేస్ట్ జతచేయండి. రెండు పదార్థాలను బాగా కలపండి.మీ ముఖం మీద ఈ పేస్ట్ ను సమానంగా రాసుకుని, 2 నుండి 3 నిమిషాలు మృదువుగా మర్దన చేయండి. 20 నిముషాల పాటు ఆరనిచ్చి, సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. మీ చర్మాన్ని పునరుజ్జీవింప చేయడానికి వారానికి ఒకసారి ఈ మాస్కును ఉపయోగించండి.4. పెరుగు, పాలు మరియు ఎర్ర చందనం పొడి ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి2 టేబుల్ స్పూన్ల పెరుగు2 టేబుల్ స్పూన్ల పాలు టేబుల్ స్పూన్ పసుపుతయారీ విధానం:మీ చర్మం మచ్చలు మరియు పిగ్మెంటేషన్ కలిగి ఉంటే, ఈ ప్యాక్ మీకు ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది

మరియు సమానమైన మేని ఛాయను ఇస్తుంది.ఒక గిన్నెలో, 1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి, పెరుగు మరియు పాలు కలపాలి. మీకు అలెర్జీ లేనట్లయితే చిటికెడు పసుపును దీనికి కలపండి. దీన్ని మీ ముఖానికి రాసుకుని కొద్ది నిమిషాల పాటు ఆరనివ్వండి. తరువాత సాధారణ నీటిని ఉపయోగించి రుద్దుకుంటూ శుభ్రం చేసుకోవాలి. ముఖం కడుక్కున్నాక పొడిగా తుడుచుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి ఒకసారి లేదా రెండుసార్లు ఈ పద్ధతిని పాటించండి. 5. దోసకాయ మరియు ఎర్ర చందనం పొడి ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి1 దోసకాయతయారీ విధానం:దోసకాయలోని చల్లబరిచే లక్షణాలు, మీ చర్మం తాజాగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడతాయి. ఎర్ర చందనం పొడిని దీనికి కలిపి ఉపయోగించినప్పుడు, అది సూర్యుని ప్రతాపం వలన కమిలిన చర్మాన్ని సహజస్థితికి తీసుకురావడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది.దోసకాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోయండి. దీనిని ఒక పేస్ట్ గా చేయండి. మీరు దోసకాయలు తురిమి కూడా రసంని తీసుకోవచ్చు. ఇప్పుడు ఎర్ర చందనం పొడికి, 2 టేబుల్ స్పూన్ల దోసకాయ రసం చేర్చి బాగా కలపాలి.దీన్ని మీ ముఖానికి రాసుకుని 15 నిముషాల పాటు ఆరవ్వండి. 15 నిముషాల తరువాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు తేడా గమనించే వరకు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించండి.

## గరం-మసాలా దినుసులు వాటి ఆరోగ్య ప్రయోజనాలు!

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): భారతీయులు వండే అనేక వంటకాలలో మసాలా మిక్సా గరం–మసాలాను ఉపయోగిస్తారు. గరం మసాలా అనేది కొత్తిమీర, యాలకులు, జీలకర్ర, దాల్చినచెక్క, ఆవాలు, లవంగం, సోపు, మిరియాల %ర% మొతటం వంటి సుగంధ ద్రవ్యాల సమ్మేళనం. ఈ వ్యాసంలో, గరం మసాలా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గుర్చి మీరు తెలుసుకుంటారు.

ప్రత్యేకించి ఇంట్లో తయారుచేసే గరం మసాలా – దుకాణాలలో కొన్న గరం మసాలా కంటే ఎక్కువ రుచిని అందిస్తుంది. మీ వ్యక్తిగత రుచి %ర% మీ నివాస ప్రాంతంలో లభించే సుగంధ ద్రవ్యాలపై ఆధారపడినందువల గరం మసాలా తయారీకి సరైన పద్ధతి అంటూ ఏమీలేదు.ఆయుర్వేదం ప్రకారం, గరం మసాలా మన శరీరంలో వేడిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నదని ప్రత్యేకంగా పేరు పెట్టబడింది. సరైన మోతాదులో గరంమసాలాను కలిగి ఉండి మీకు బాగా వేడి చేసే ఆహారాలను నిర్దిష్టమైన మొత్తంలో తీసుకోవడం వల్ల అది మీ జీర్ణక్రియను సరిగ్గా నిర్వహించడానికి సహాయపడుతుంది.గరం మసాలా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, మీరు మసాలాలో వాడే దినుసుల వల్ల చేకూరే ఆరోగ్య ప్రయోజనాల ద్వారా చేకూరేవిగా ఉంటాయి.గరం–మసాలా దినుసులు %ర% వాటి ఆరోగ్య ప్రయోజనాలు ! 1. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది :– గరం మసాలా శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది, తత్ఫలితంగా జీవక్రియను పెంచుతుంది. ఇది నెమ్మదించిన మీ జీర్ణ ప్రక్రియను నిరోధించడమే కాక శరీరంలో విష వ్యర్థాల నిర్మూలాన్ని కూడా అడ్డుకుంటుంది. అంతేకాకుండా ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది %ర% త్వరగా జీర్ణమయ్యే శక్తిని కూడా కలిగిస్తుంది. గరం మసాలాలో ఉండే లవంగాలు %ర% జీలకర్ర, అజీర్ణమును %ర% ఆసిడిటీని మీకు దూరంగా ఉంచుతుంది. జీర్ణాశయాన్ని మెరుగుపరచడంలో సహాయపడే మిరియాలు %ర% ఏలకులు గరంమసాలాలో వాడబడుతున్నాయి. 2. కొలెస్ట్రాల్ %ర% బ్లడ్ షుగర్ల తగ్గిస్తుంది :–గరం మసాలాలో ఉపయోగించే లవంగాలు, మిరియాలు, ఏలకులు %ర% దాల్చిన చెక్క వంటి పదార్థాలు శరీరంలో ఉన్న చెడ్డ కొలెస్ట్రాల్ (%నాబా%) స్థాయిలను తగ్గిస్తాయి. దాల్చిన చెక్క టైప్ 2 మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది, అలాగే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది %ర% గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది, వీటిలో యాంటీ క్యాన్సర్ లక్షణాలను కూడా కలిగి ఉంది. కొత్తిమీర కూడా రక్తంలో కొలెస్ట్రాల్ %ర% చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.3. మలబద్దకమును నిరోధిస్తుంది :–గరం మసాలా చేకూర్చే ప్రయోజనాల్లో ఒకటి మిమ్మల్ని మలబద్దకం నుండి బయట పడేయడం. గరం మసాలాని తీసుకోవటం వల్ల సమర్థవంతమైన జీర్ణక్రియకు దారి తీస్తుంది, అంతిమంగా శరీరంలోని వ్యర్థాలను బయటకు తొలగించడానికి దారితీస్తుంది.4. డయాబెటిస్తో పోరాడుతుంది :–గరం మసాలాలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలుగచేసే దాల్చినచెక్కను కలిగి ఉంటుంది. ఈ మసాలా మధుమేహాన్ని సహజంగా నిర్మూలించేందుకు రక్తంలో ఉన్న చక్కెర స్థాయిలను సహజంగానే నియంత్రించే సామర్థ్యమును కలిగి ఉంది. అంతేకాకుండా, ఇది రక్తంలో ఉన్న చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి అవసరమైన ఇన్సులిన్ హార్మోన్ను మెరుగుపరుస్తుంది.5. వాపులతో పోరాడుతుంది :–గరం మసాలా పొడిలో జీలకర్ర అనేది చాలా ముఖ్యమైన పదార్థాలలో ఒకటి. ఇది జీర్ణశక్తిని పెంచి, మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది %ర% మీ హృదయ స్పందన రేటును క్రమబద్ధీకరించే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీలకర్రలో ఐరన్ కూడా సమృద్ధిగా లభించడం వల్ల మీ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. 6. జీవక్రియను పెంచుతుంది :–గరం మసాలాలోని ఉండే పదార్థాలలో ఫైటో న్యూట్రియంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఇది జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. శరీర జీవక్రియను బాగా మెరుగుపరచడంలో మిరియాలు సహాయపడతాయి. గరంమసాలాలో ఉన్న అన్ని పదార్థాలు శరీరంలో ఉన్న వివిధ అవయవాల పనితీరును వృద్ధి చేయడంలో కూడా బాధ్యతగా ఉంటాయి.7. నోటి దుర్వాసనను తొలగించి – దంతాలను బలపరుస్తుంది :–గరం మసాలాలో ఉన్న లవంగాలు మరియు ఏలకులు చెడ్డ శ్వాసతో పోరాడడంలో చాలా ప్రభావవంతమైనవి పనిచేస్తాయి. దంతక్షయం మరియు ఇతర వంటి సమస్యలకు వచ్చినప్పుడు లవంగాలు ఉత్తమంగా పనిచేస్తుంటాయి. లవంగాలలో కాల్షియం, విటమిన్లు %ర% ఒమేగా 6 కొవ్వు ఆమ్లాల వంటి అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్లకు మూలంగా ఉంది.8. కడుపు ఉబ్బరాన్ని నివారిస్తుంది :–గరం మసాలా జీర్ణశక్తిని పెంచుతుంది. కడుపు ఉబ్బరం, వికారం %ర% అపానవాయువు వంటి సమస్యలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఆహారనాళమును



ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.9. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేస్తుంది :–వయస్సు కారణంగా వచ్చే వృద్ధాప్యాన్ని తగ్గించేందుకు గరంమసాలాలో ఉండే మిరియాలు %ర% జీలకర్ర వంటి పదార్థాలకు సహకరించినందుకు గాను మనం ప్రత్యేకమైన కృతజ్ఞతలను వాటికి చెప్పాలి. మిరియాలలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ %ర% యాంటీఇంఫ్లమేటిక్ లక్షణాలను కలిగి ఉన్న కారణంగా ఇవి అద్భుతమైన యాంటీ–ఏజింగ్గా పనిచేస్తూ మీకు మంచి ప్రయోజనాలను అందిస్తాయి. మీ ఇంట్లోనే గరం మసాలాని ఎలా తయారు చేయాలి ?ఇంత వరకు మీరు గరంమసాలా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు కదా, ఇప్పుడు గరంమసాలా తయారీ విధానాన్ని కూడా తెలుసుకోండి.గరంమసాలా తయారీకి కావలసినవి :–½ కప్పు కొత్తిమీర విత్తనాలు2 టేబుల్ స్పూన్ల మిరియాలు2 టేబుల్ స్పూన్ల లవంగాలు2 టేబుల్ స్పూన్ల ఏలకులు1 టేబుల్ స్పూన్ జీలకర్ర3–4 స్టార్ సొంపు1–ఇంచ్ గల దాల్చిన చెక్క2 పలావు ఆకులుప్ర జాజికాయ తయారీ విధానం:ఒక స్కిల్లెట్లో అన్ని సుగంధ ద్రవ్యాలను వేసి, వాటిని 5 నిమిషాలు బాగా వేపుకున్నా కాల్చండి.అలా వేయించిన పదార్థాలన్నింటిని పొడిగా అయ్యే వరకు అన్ని మసాలా దినుసులను ఒక మిక్సీలో బాగా గ్రైండ్ చేయాలి.ఇప్పుడు, మీరు వంటలలో ఉపయోగించడం కోసం గరంమసాలా సిద్ధంగా ఉంది.

## ఆపిల్ సిడర్ వినేగార్ తో యాక్నేను ఎలా తగ్గించుకోవచ్చు?

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): యాపిల్ సిడర్ వినేగార్ ద్వారా అందే బ్యూటీ బెనిఫిట్స్ అనేవి ఈ మధ్య కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. షుగర్, ఈస్ట్ మరియు ఆపిల్స్ నుంచి తయారైన ఈ ఒక రకమైన వినేగార్ బ్రౌనిష్ గోల్డ్ కలర్ లో ఉంటుంది. దీని నుంచి అనేక సౌందర్య అలాగే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వివిధ రకాల చర్మ సమస్యలను తగ్గించేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ ను ఉపయోగించడం ప్రాచుర్యం పొందిన విషయమే.అందుకే, దీన్ని ఎసెన్షియల్ స్కిన్ కేర్ ఇంగ్రీడియెంట్ గా పేర్కొంటారు. బ్యూటీ రొటీన్ లో యాపిల్ సిడర్ వినేగార్ ను ముఖ్యమైన స్థానం లభించడానికి కూడా ఒక కారణం ఉంది. ఈ పదార్థంలో వివిధ చర్మ సమస్యలను నివారించే గుణాలు కలవు.ఉదాహరణకు, ఇందులో ఆల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్స్ కలవు. ఈ పదార్థాలు చర్మంపై పేరుకున్న డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగిస్తాయి. అలాగే, చర్మానికి నిగారింపును అందిస్తాయి. స్కిన్ టెక్చర్ ను మెరుగుపరిచే గుణాలు కూడా ఇందులో పుష్కలంగా కలవు. అలాగే, స్కిన్ ఇన్ఫెక్షన్స్ కూడా తొలగిపోతాయి.యాక్నేను తగ్గించేందుకు యాపిల్ సిడర్ వినేగార్ అత్యద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో, సిట్రిక్, లాక్టిక్ మరియు ఎసిటిక్ యాసిడ్స్ కలవు. ఇవి చర్మం యొక్క పీహెచ్ లెవెల్స్ ను బాలన్స్ చేస్తాయి. యాక్నేకు దారితీసే బ్యాక్టీరియాను నశింపచేస్తాయి. ఇందులో, లభించే యాంటీ ఇంఫ్లేమేటరీ ప్రాపర్టీస్ అనేవి యాక్నే ద్వారా తలెత్తే ఇంఫ్లేమేషన్ , రెడ్ నెస్ తో పాటు దురదను తగ్గించి ఉపశమనాన్ని అందిస్తాయి. వివిధ అధ్యయనాలలో ఈ విషయం స్పష్టమైంది. యాపిల్ సిడర్ వినేగార్ అనేది యాక్నే బారిన పడే చర్మాన్ని సంరక్షిస్తుంది.ఆపిల్ సిడర్ వినేగార్ ని పైపూతగా స్కిన్ పై వాడితే స్కిన్ పోర్స్ లో దాగున్న మురికి అలాగే బ్యాక్టీరియా తొలగిపోతాయి. దీన్ని రెగ్యులర్ గా వాడితే యాక్నే సమస్య తగ్గిపోతుంది.ఆపిల్ సిడర్ వినేగార్ ని యాక్నే ప్రోన్ స్కిన్ కలిగిన వారు ఏ విధంగా వాడితే వారి చర్మానికి మేలు కలుగుతుందో ఇక్కడ సవరంగా వివరించాము.యాక్నే సమస్యను తగ్గించుకునేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ టోనర్ ను తయారుచేయడమెలా?కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 కప్పుల డిస్టిల్డ్ వాటర్1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ఎలా వాడాల్సి ఈ పదార్థాలన్నిటినీ కలిపి మిశ్రమాన్ని తయారుచేయండి.ఈ మిశ్రమాన్ని ఒక స్ప్రే బాటిల్ లోకి తీసుకుని చల్లటి అలాగే పొడి ప్రాంతంలో భద్రపరచండి.ఈ టోనర్ ని కాటన్ బాల్ పై కాస్తంత స్ప్రే చేయండి.ఈ కాటన్ బాల్ తో చర్మాన్ని సున్నితంగా రుద్దండి.ఎలా పనిచేస్తుంది?ఆపిల్ సిడర్ వినేగార్ లో ఉండే యాసిడిక్ ప్రాపర్టీస్ అనేవి అలోవెరా జెల్ లో లభించే యాంటీ ఆక్సిడెంట్స్ తో కలిసి చర్మాన్ని సంరక్షిస్తాయి. యాక్నేకి దారితీసే బ్యాక్టీరియాను తొలగిస్తాయి. అలాగే, ఈ టోనర్ అనేది తరచూ యాక్నే బారిన పడే వారికి ఇంఫ్లేమేషన్ మరియు ఇరిటేషన్ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది.యాక్నేను తొలగించడం కోసం యాపిల్ సిడర్ వినేగార్ పేస్ట్ ను తయారుచేయడమెలాకావాల్సిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్3 టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా1 టీస్పూన్ డిస్టిల్డ్ వాటర్ఎలా వాడాల్సి పైన పేర్కొన్న పదార్థాలని బాగా కలిపి పేస్ట్ ను తయారుచేయండి.ప్రభావిత ప్రాంతంపై దీనిని అప్లై చేయండి.ఐదు నుంచి పది నిమిషాల పాటు అలాగే ఉంచండి.గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడగండి.ఎలా పనిచేస్తుంది:యాపిల్ సిడర్ వినేగార్ లోని సుగుణాలు బేకింగ్ సోడాలోని యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ తో కలిసి చర్మాన్ని డీటాక్సిఫై చేసేందుకు తోడ్పడతాయి. తద్వారా, యాక్నేకు దారితీసే బ్యాక్టీరియాను తొలగిస్తాయి. యాక్నేను తొలగించేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ స్క్రబ్కావాల్సిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 టేబుల్ స్పూన్ల గ్రాన్యులేటెడ్ షుగర్ఎలా వాడాల్సి ఈ పదార్థాలను బాగా కలపండి.ఈ తయారైన మిశ్రమంతో ముఖంపై స్క్రబ్ చేయండి.గోరువెచ్చటి నీటితో రిన్స్ చేయండి.ఎలా పనిచేస్తుందిఈ స్క్రబ్ చర్మాన్ని ఎక్స్ఫోలియేట్ చేసేందుకు తోడ్పడుతుంది. పోర్స్ లో పేరుకున్న మురికిని తొలగించి ఇన్ఫెక్షన్ కు దారితీసే బ్యాక్టీరియాపై పోరాటం జరుపుతుంది. ఆపిల్ సిడర్ వినేగార్ లో ఉండే యాసిడిక్ ప్రాపర్టీస్ షుగర్ లో ఉండే హ్యూమెక్టెంట్ ఏజెంట్స్ తో కలిసి చర్మం యొక్క పీ హెచ్ లెవల్స్ ని బాలన్స్ చేసేందుకు తోడ్పడతాయి.

ఆ విధంగా యాక్నే బ్రేకవుట్స్ ను తొలగిస్తాయి.ఆపిల్ సిడర్ వినేగార్ స్టీమ్కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 కప్పుల బాయిల్డ్ వాటర్3 లేదా నాలుగు చుక్కల టీ ట్రీ ఆయిల్ఎలా వాడాల్సి బాయిల్డ్ వాటర్ ని ఒక పెద్ద పాత్రలోకి తీసుకోండి. అందులో పైన పేర్కొన్న పదార్థాలను వేయండి. ఈ నీటిని ముఖానికి ఆవిరి పట్టించండి. ఈ క్రమంలో ఆవిరి బయటకు పోకుండా తలపై టవల్ తో కవర్ చేసుకోండి.ఇలా ఐదు నుంచి పదిహేను నిమిషాల పాటు ఆవిరి పట్టండి.గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఇదెలా పనిచేస్తుంది:పోర్స్ లో పేరుకుపోయిన డెడ్ స్కిన్ సెల్స్ అలాగే మురికి వలన యాక్నే సమస్య తలెత్తుతుంది. ముఖానికి ఆవిరిపట్టేటప్పుడు మూసుకుపోయిన పోర్స్ అనేవి తెరుచుకుంటాయి. ఆ విధంగా పోర్స్ క్లీన్ అవుతాయి. ఈ విధానంలో ఆవిరి పెట్టడం ద్వారా ఆపిల్ సిడర్ వినేగార్ మరియు టీ ట్రీ ఆయిల్ లోని సుగుణాలు చర్మంలోకి ప్రవేశించి చర్మాన్ని నరిష్ చేస్తాయి. ఆ విధంగా యాక్నే సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది.

## పాలివ్వాలంటే...ఇవి తినాలి

తల్లి పాల వారోత్సవం సందర్భంగా



పాలిచ్చే ప్రతి తల్లికీ బోలెడు సందేహాలు. పాపాయికి సరిపడా పాలు పడాలంటే... ఏం తినాలి, ఏం తినకూడదు... ఇలా ఎన్నో ఉంటాయి. ఈ సమయంలో ఆహారపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే అదనంగా కెలోరీలు అందేలా చేసుకోవాలి. అదెలాగో తెలుసుకుందామా...

బాలింతకు ప్రత్యేకించి ఇనుము, క్యాల్షియం, పొటాషియం, విటమిన్ ఎ, డి వంటి పోషకాలు అవసరం అవుతాయి .ఇవి తల్లిపాల ఉత్పత్తిని పెంచుతాయి. అదనంగా 600 కిలో కెలోరీలు అవసరం. అసలు ఏ పదార్థాలు తీసుకోవాలంటే... ఓట్మీల్: ఇందులో అధికమొత్తంలో ఇనుము లభిస్తుంది. ఇది ప్రసవం అయ్యాక వచ్చే రక్తహీనతను నిరోధించడానికి చాలా అవసరం. రక్తహీనత ఉంటే పాల ఉత్పత్తి తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇనుము రక్తంలోని ఎర్రరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది క్రమంగా తల్లిపాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. ఇనుము కోసం బెల్లం, ఖర్జూరాలూ తీసుకోవడం మంచిది.వెల్లుల్లి: బాలింతల్లో పాలు పెరిగేందుకు ఇది ఎంతో తోడ్పడుతుంది. దీంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోజనాలూ ఎక్కువే. సాధారణంగా పసిపిల్లల్లో గ్యాస్ సమస్య వల్ల కడుపు నొప్పి వస్తుంది. దీనిని నివారించడంలో వెల్లుల్లి కీలకంగా పని చేస్తుంది. పచ్చి బొప్పాయి: ఇది శరీరంలో ఆక్సిటోసిన్ ఉత్పత్తిని పెంచి పిల్లలకు సరిపడా పాలు వృద్ధి చెందేలా చేస్తుంది. దీన్ని ఉడికించి కూర రూపంలో తిన్నా, అలానే సలాడ్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితం ఉంటుంది. థాయ్ రెస్టారెంట్లలో దీన్ని ఎక్కువగా వాడతారు. పండ్లు: వీటిల్లో అధికమొత్తంలో పోషకాలు లభిస్తాయి. ఇవి మలబద్ధకాన్ని నిరోధిస్తాయి. రోజూ కనీసం రెండు కప్పుల పండ్ల ముక్కలను తినగలిగితే మంచిది. ఆరటి, మామిడి, తర్బూజా వంటి పండ్లను తీసుకోవడం వల్ల పొటాషియం, విటమిన్ ఎ అధికమోతాదులో లభిస్తాయి.లికూరగాయలు, ఆకుకూరలు: బాలింత తన ఆహారంలో కూరగాయల మోతాదుని పెంచాలి. వీటిల్లో కీలకమైన విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు...ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా పాలకూర, ఇతర ఆకుకూరలు, క్యారెట్లు, చిలగడదుంప, గుమ్మడి, టొమాటోలు, తృణధాన్యాల వంటివి పాల ఉత్పత్తిని పెంచుతాయి. పాలకూరలో ఎక్కువగా ఇనుము ఉంటుంది. దీన్ని ఉడికించి తినడం మంచిది. పాల ఉత్పత్తిని పెంచడంలో క్యారెట్ ఒకటి. దీనిలో ఎక్కువ మొత్తంలో లభించే విటమిన్ ఎ పాపాయి ఎదుగుదలలోనూ కీలకంగా పనిచేస్తుంది. మెంతులు: ఈ గింజల్ని నీటిలో మరిగించి టీలా తాగడం మంచిది. నట్స్: వీటిని తినడం వల్ల శరీరంలో సెరటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది తగినన్ని తల్లిపాలు తయారవడానికి సాయపడుతుంది.

పాలిచ్చేటప్పుడు శరీరానికి అదనంగా ఇరవైఐదు గ్రాముల వరకూ మాంసకృత్తులు ప్రతిరోజూ అవసరం అవుతాయి. అందుకోసం బీన్స్, బఠానీలు, నట్స్, గింజలు, పాలు వంటివి తీసుకోవాలి. మాంసాహారులైతే చేపలు, కీమా వంటివి తినొచ్చు. సముద్ర ఆహారం తీసుకోవడం వల్ల పాపాయి మెదడు చక్కగా వృద్ధి చెందుతుంది. అందులోని ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్లు కీలకంగా పనిచేస్తాయి.ఇవి వద్దుపిల్లలకు పాలిచ్చే సమయంలో తీసుకోకూడని పదార్థాలూ ఉన్నాయి. అవేంటంటే...! కృత్రిమ తీపిని అందించే పదార్థాలను, చాక్లెట్లను తినకూడదు. మసాలా దినుసులకు ఈ సమయంలో దూరంగా ఉండటమే మంచిది.

పుల్లటి పండ్లను తీసుకోకూడదు. నీ అధికమోతాదులో టీ, కాఫీలు తాగడం వల్ల వాటిల్లో ఉండే కెఫీన్ పాపాయి నిద్రకు భంగం కలిగిస్తుంది. సోడాలు, టీలకూ దూరంగా ఉండాలి.

## ఉసిరికాయతో సాంబార్ ఎలా చేయాలో చూద్దాం...

హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): ఉసిరికాయలో సి విటమిన్ అధికంగా ఉంటుంది. ఈ ఉసిరిలో క్యాల్షియం, పాస్పరస్, ఇనుము, విటమిన్ బి వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి నీరసం, అలసటను తగ్గిస్తాయి. ఇటువంటి ఉసిరికాయతో సాంబార్ ఎలా చేయాలో చూద్దాం.కావలసిన పదార్థాలు:ఉసిరికాయలు – ఆరుకందిపప్పు – 1 కప్పుపసుపు – 1 స్పూన్సాంబారుపొడి – 2 స్పూన్స్పచ్చిమిర్చి – 4ఇంగువ – చిటికెడుఉప్పు – తగినంతనూనె – 2 స్పూన్స్కొత్తిమీర తురుము – 2 స్పూన్స్ఎండుమిర్చి – 2ఆవాలు – 1 స్పూన్కరివేపాకు – 2 రెబ్బలుతయారీ విధానం:ముందుగా కందిపప్పును మెత్తగా ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉసిరికాయల్ని కడిగి ముక్కలుగా కోసి గింజలు తీసి మెత్తగా ఉడికించాలి అందులోనే పసుపు, పచ్చిమిర్చి వేసి మెదపాలి. తరవాత ఈ ముద్దను ఉడికించిన కందిపప్పులో వేసి కలిపి తగినన్ని నీళ్లు పోసి, ఉప్పు, సాంబారుపొడి వేసి మరిగించుకోవాలి. ఇప్పుడు తాలింపు దినుసులతో పోపు చేసి సాంబారులో కలిపితే వేడివేడి ఉసిరి సాంబార్ రెడీ.



# సినిమా



## బాక్సాఫీస్ చూపు 'కింగ్డమ్' వైపు

భారీ అంచనాలతో కింగ్డమ్ థియేటర్లలో అడుగు పెట్టేసింది. యుఎస్ ప్రీమియర్ షోల నుంచి మంచి రిపోర్టులు రావడం శుభ పరిణామం. ఇండియాలో ఏడు గంటల నుంచి ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మధ్యాన్నానికి క్లారిటీ వచ్చేశారన్న అభిప్రాయం ఆడియన్స్‌లో కలిగింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే ట్రెండ్ చూపించడం సాధ్యమయ్యింది. ప్రీమియర్లతో అర మిలియన్ దాటేసిన కింగ్డమ్ ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే మాత్రం రెండు వారాల పాటు వసూళ్లను కొల్లగొట్టేయొచ్చు. హరిహర వీరమల్లు ఫలితం తేలిపోయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి కళ్ళు దీని మీదే ఉన్నాయి. థియేటర్ ఆక్యుపెన్సీలు అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితిలో విజయ్ దేవర కొండ తిరిగి హౌస్ ఫుల్స్ పెడ



స్తుంది. తక్కువ టైం ఉన్నా సరే ఎక్కువ ప్రమోషన్లు చేసుకోవడంలో టీమ్ సక్సెస్సయ్యింది. ముఖ్యంగా ట్రైలర్ కట్‌ని డిజైన్ చేసిన తీరు అంచనాలు పెంచింది. ఏదో రెగ్యులర్ మూవీ అనిపించకుండా ఇంటెన్స్ డ్రామా క్రియేట్ తాడనే అభిప్రాయం బయ్యర్ వర్గాల్లో బలంగా ఉంది. గత ఫ్లాపుల ప్రభావం లేకుండా విజయ్ దేవర కొండకు గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్ రవిచందర్ అండగా నిలబడ్డారు. దానికి తోడు సితార ఎంటర్ టైన్మెంట్స్ మార్కెటింగ్ చాలా ప్లస్ అయ్యింది. ఇంకో పది రోజుల్లో సరిగ్గా పధ్నాలుగు రోజుల టైం కింగ్డమ్‌కు ఉంది.

## సూరికి టైమ్ ఇచ్చిన పవన్ కళ్యాణ్?

ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సినిమాల్లో రావాల్సినవి రెండే ఉన్నాయి. ఓజి షూటింగ్ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25 రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ చివరి దశలో ఉంది. వారం లోపే గుమ్మడికాయ కొట్టేలా ఉన్నారు. హరిహర వీరమల్లు పార్ట్ 1 ఫలితం చూశాక రెండో భాగం మీద ఆశలు సన్నగిల్లాయి. ఒకవేళ నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణలు పూను కున్నా ఫ్యాన్సే వద్దనేలా ఉన్నారు.



వీటి సంగతి పక్కన పెడితే పవన్ ఎప్పుడో కమిట్‌మెంట్ ఇచ్చిన మూవీ మరొకటి ఉంది. నిర్మాత రామ్ తాళ్ళూరితో సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఫీషియల్ ప్రకటన వచ్చి ఏళ్ళు గడిచిపోయాయి. తర్వాత అప్డేట్ లేదు. తాజా సమాచారం మేరకు ఇది కూడా లైన్ లోకి వస్తోందట. అయితే సురేందర్ రెడ్డి ముందు చెప్పిన కథకు ఎక్కువ డేట్స్, భారీ బడ్జెట్ అవసరం ఉండటంతో దాన్ని పక్కనపెట్టేసి ఒక తమిళ రీమేక్‌ని పవన్ సూచించినట్టు ఒక గాసిప్ ఇండస్ట్రీ వర్గాల్లో తిరుగుతోంది. రాజకీయంగా తానున్న బిజీలో ఎక్కువ స్ట్రెయిట్ ఫిలింస్ చేయలేనని, వేగంగా పూర్తయ్యే ఛాన్స్ ఉన్న రీమే కుల మీద దృష్టి పెట్టడం తప్ప వేరే ఆప్షన్ లేదని సూరికి చెప్పినట్టుగా వినికిడి. ఏజెంట్‌తో దారుణమైన డిజాస్టర్ మూటగట్టుకున్న సురేందర్ రెడ్డికి ఎస్ అనడం మినహా మరో మార్గం ఉండదు.

## సర్దార్ కష్టాలు చూస్తే జాలేస్తుంది

బాలీవుడ్‌లో ఇప్పుడు మినిమమ్ గ్యారెంటీ హిట్స్ ఉన్న హీరో అజయ్ దేవగన్. బడ్జెట్, జానర్ ఎంతైనా, ఏదైనా పెట్టుబడిని సేఫ్‌గా ఇవ్వగలుగుతున్నాడు. అలాంటి స్టార్ హీరో కొత్త సినిమాకు కష్టాలు రావడమంటే విచిత్రమేగా. ఆగస్ట్ 1 అంటే ఇంకో రెండు రోజుల్లో సన్నాఫ్ సర్దార్ 2 విడుదల కాబోతోంది. మొదటి భాగం మన సునీల్ మర్యాదరామన్నకు రీమేక్. ఇప్పుడీ సీక్వెల్ పూర్తిగా కొత్త కథతో



రాసుకున్నారు. సర్దార్ విదేశాలకు వెళ్తే ఏమవుతుందని పాయింట్ మీద రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ట్రైలర్ మీద ఆశించిన స్పందన రాకపోగా ట్రోలింగ్ కు గురయ్యింది. ఇదిలా ఉండగా సన్నాఫ్ సర్దార్ 2కి దేశవ్యాప్తంగా థియేటర్ల కొరత ఎదురయ్యిందట. ఎందుకంటే అయిదు వందల కోట్ల వైపు పరుగులు పెడుతున్న సైయారా బాక్సాఫీస్ వద్ద ఇంకా స్ట్రాంగ్‌గా ఉండటంతో ఎగ్జిబిటర్లు మూడో వారంలోనూ దాన్ని కొనసాగించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇంకోవైపు యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ అనూహ్యంగా పికప్ అయిపోయి భాషతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లో రికార్డు వసూళ్లు రాబడుతోంది. దీన్ని తీసేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ఇష్టపడటం లేదు. దక్షిణాదిలో విజయ్ దేవరకొండ కింగ్డమ్ వల్ల మల్టీప్లెక్సుల్లోనూ అవసరమైన స్క్రీన్లు దొరకడం లేదు. ఇవన్నీ ఒక ఎత్తైతే సన్నాఫ్ సర్దార్ 2కి బజ్ లేకపోవడం గమనించిన నిర్మాతలు మొదటి రోజే టికెట్ల మీద 50శాతం డిస్కౌంట్ ప్రకటించారు. కాకపోతే రెండు కొంటేనే ఈ ఆఫర్ వర్తిస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే వన్ ప్లస్ వన్ అన్నమాట. ఇంకో ట్విస్ట్ ఏంటంటే సన్నాఫ్ సర్దార్2 తో పాటుగా త్రిప్తి డిమ్రి ధఢక్ 2ని పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడటం అంటే ఇదే.




## హిందీ సినిమా కష్టం..!

ఒకప్పుడు కోలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకడిగా ఉండేవాడు మురుగదాస్. తమిళంలో ఆయన రూపొందించిన రమణ, గజిని, కత్తి, తుపాకి సినిమాలు మామూలు హిట్లు కాదు. 'రమణ' తెలుగులోకి 'ఠాగూర్' పేరుతో రీమేక్ అయి ఇక్కడ ఇండస్ట్రీ హిట్ అయింది. 'గజిని' తెలుగు లోకి అనువాదమై ఇక్కడా బ్లాక్ బస్టర్ అయింది. హిందీలో మురుగదాసే డైరెక్ట్ చేయగా.. అక్కడా భారీ విజయా న్నందుకుంది. దీంతో ఇటు తెలుగులో, అటు హిందీలోనూ



ఆయనకు అభిమానులు ఏర్పడ్డారు. తెలుగులో తర్వాత మెగాస్టార్ చిరంజీవితో మురుగదాస్ తీసిన 'స్టాలిన్' ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ఐతే గత కొన్నేళ్లుగా మురుగ దాస్‌కు అస్సలు కలిసి రావడం లేదు. తెలుగులో 'స్పైడర్', హిందీలో 'సికందర్' దారుణమైన ఫలితా న్నందుకున్నాయి. తమిళంలో దర్బార్ కూడా సరిగా ఆడలేదు. 'సికందర్' రిజల్ట్ చూశాక మురుగదాస్ పనైపోయిందని తేల్చేశా రంతా. ఐతే తమిళంలో శివకార్తికేయన్ హీరోగా రూపొందిస్తున్న 'మదరాసి'తో బౌన్స్ బ్యాక్ అవుతానని ధీమాగా ఉన్నాడు మురుగ. ఈ సందర్భంగా ఆయన ఒక ఇంటర్వ్యూలో తమిళేతర భాషల్లో అనుకు న్నంతగా తాను సక్సెస్ కాకపోవడంపై మాట్లాడారు. తాను వేరే భాషలకు, ముఖ్యంగా హిందీకి వెళ్తే సినిమా తీయడంలో హ్యాండి క్యాప్డ్ అయిపోతానని చెప్పాడు. "నా మాతృ భాషలో సినిమాలు తీయడం నాకు సులువు. ఇక్కడి వారికి ఎలాంటి కథ నచ్చుతుందో నాకు తెలుసు.

## రాజమౌళి టార్గెట్ పుట్టినరోజు కాదు

ఆగస్ట్ 9 మహేష్ బాబు పుట్టినరోజు రానుంది. అభిమానులు సహజంగానే ఎస్ఎస్ఎంబి 29 అప్డేట్ గురించి ఎదురు చూస్తారు. కానీ ఈసారి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ఉండదని రెండు రోజుల క్రితమే క్లారిటీ వచ్చేయడంతో అతడు రీ రిలీజ్‌తోనే సర్దుకోక తప్పదు. దానికి అనుగుణంగానే ఫ్యాన్స్ ఓ రేంజ్ లో దానికి పబ్లిసిటీ ఇస్తున్నారు. చూస్తుంటే స్ట్రెయిట్ సినిమా రేంజ్ లో హడావుడి జరగడం ఖాయమే. ఖలేజా రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఇదిలా ఉంచితే అసలు రాజమౌళి మహేష్ బర్త్ డేని ఎందుకు సీరియస్ గా తీసుకోలేదనే పాయింట్ కొద్దాం. నిజానికి జక్కన్న మనసులో ఇప్పట్లో ఎలాంటి అప్డేట్ ఇచ్చే ఉద్దేశంలో లేదట. ఎలాగూ 2027 రిలీజ్ కాబట్టి కావాలంటే వచ్చే సంవత్సరం మహేష్ పుట్టినరోజుకి టీజర్ వదలొచ్చనే ప్లానింగ్‌లో ఉన్నారట. ఇప్పటిదాకా కనీసం పూజా కార్యక్రమాల వీడియో కూడా బయటికి రాలేదు. ఎందుకయ్యా అంటే



ఎస్ఎస్ఎంబి 29 కోసం పలు అంతర్జాతీయ సంస్థలు కొలాబరేషన్ కోసం ప్రయత్నిస్తున్నాయి. వాటితో డీల్స్ చేసుకుని హాలీవుడ్ కంపెనీ టైఅప్ ద్వారా ఆస్కార్ మార్గాలు మరింత సుగమం చేసుకోవాలనేది రాజమౌళి మాస్టర్ ప్లాన్. అది ఖరారు అయ్యే దాకా అఫీషియల్‌గా టీమ్ నుంచి ప్రెస్ మీట్లు వగైరాలు ఉండవు. అందుకే దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీదే ఈ ప్యాన్ ఇండియా మూవీ రూపొందుతున్నా ఇప్పటిదాకా ఒక పోస్టర్ కానీ ప్రొడక్షన్ హౌస్ తరఫున ఒక ట్విట్టర్ హ్యాండిల్ కానీ మొదలుపెట్టలేదు. పార్ట్‌నర్స్ లాకయ్యాక అప్పుడు ఒక గ్రాండ్ ఈవెంట్ ద్వారా మొత్తం వివరాలు వెల్లడిస్తారు. అప్పటి దాకా ఫ్యాన్స్‌కి లాంగ్ వెయి టింగ్ తప్పదు.

## ఒటిటిలోకి సుహాస్ కొత్త చిత్రం..

షార్ట్ ఫిలిమ్స్‌లో నటించి.. తన ప్రతిభతో అందరినీ మెప్పించి.. వెండితెరపై సక్సెస్‌ఫుల్ హీరోగా దూసుకుపోతున్నాడు సుహాస్. అతడు నటించిన లేటెస్ట్ చిత్రం 'ఓ భామ.. అయ్యో రామ'. ఈ సినిమాలో మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ నెల 11వ తేదీన విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంది. కామెడీతో పాటు ఎమోషన్స్ కలిసి ఈ సినిమా సుహాస్ ఖాతాలో మరో హిట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమా ఒటిటిలో సందడి చేసేం దుకు సిద్ధమైం ది. ప్రముఖ ఒటిటి సంస్థ ఈటివి విన్‌లో ఈ సినిమా ఆగస్టు 1వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఒటిటి సంస్థ ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. ఇక ఈ సినిమాకి రామ్ గోదల దర్శకత్వం వహించగా.. రాధన్ సంగీతం అందించారు. అలీ, అనిత, పృథ్వీ, ప్రభాస్ శ్రీను తదితరులు నటించారు.



## మాస్ జాతర రాకలో మార్పుంటుందా ?


మాస్ మహారాజా రవితేజ మాస్ జాతర ఆగస్ట్ 27 విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఆ మేరకు కొన్ని వారాల క్రితమే అధికారిక ప్రకటన ఇచ్చారు. నిజానికి ఇది ఏప్రిల్ లో రావాల్సిన సినిమా. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఒకసారి కాంపిటీషన్, మరోసారి శ్రీలీల డేట్లు అందుబాటులో లేకపోవడం, ఇంకోసారి పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కావడం ఇలా రకరకాల అడ్డంకులు ఎదురయ్యాయి. ఇటీవలే రవితేజ తండ్రి కాలం చేయడంతో మరోసారి విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఊహించని విషాదం కావడంతో మాస్ రాజా



సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. పైగా శ్రీలీల కాల్ షీట్లు లేవట. చేతిలో చూస్తేనేమో నెల రోజులు కూడా టైం లేదు. ఈలోగా ఫస్ట్ కాపీ సిద్ధం చేసి, రీ రికార్డింగ్, సెన్సార్, ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్, ప్రమోషన్ వగైరా సవాలక్ష పనులన్నీ చూసుకోవాలి. ఇది తీవ్ర ఒత్తిడికి దారి తీస్తుంది. అసలే సితార బృందం కింగ్డమ్ హడావిడిలో ఉంది. ఓ వారం దాకా దాని వ్యవహారాలు కొనసాగుతాయి. అటుపై నాగవంశీ వార్ 2 తాలూకు డిస్ట్రిబ్యూషన్, థియేటర్ రిలీజ్ వ్యవహారాల మీద దృష్టిపెట్టాలి. పెద్దమొత్తం కాబట్టి ఆషామాషీగా వేరొకరికి అప్పజెప్పలేరు. ఇంత టైట్ షెడ్యూల్ లో మాస్ జాతర మీద ఫోకస్ పెట్టడం సులభం కాదు. అందుకే ప్రెజర్ తీసుకోకూడదని అనుకుంటున్నారట. అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు కానీ ఒకవేళ నిజమైతే మాత్రం దసరాకు వెళ్ళాల్సి ఉంటుంది. అయితే ఓజి, అఖండ 2, కాంతార 2తో పండగ సీజన్ ఆల్రెడీ ప్యాక్ అయ్యి ఉంది. ఎవరైనా తప్పుకుంటే అప్పుడో స్లాట్ తీసుకోవచ్చు. కానీ అంత సులభంగా జరిగేలా కనిపించడం లేదు.

## నాగార్జున క్షమాపణలు చెప్పారు

1998లో చంద్రలేఖ సినిమాలో నాగార్జున, రమ్యకృష్ణతో ఇషా కొప్పికర్ నటించారు. ఈ సినిమాకు కృష్ణవంశీ దర్శకత్వం వహించారు. సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు చెంపదెబ్బలు సన్నివేశాన్ని ఇషా కొప్పి కర్ గుర్తు చేశారు. చంద్రలేఖ సినిమా తనకు రెండో సినిమా, హీరో నాగార్జున తన చెంపపై గట్టిగా కొట్టే సన్నివేశం ఉందని, ఆయన తనపై నెమ్మదిగా కొట్టడంతో సన్నివేశం సరిగా రాలేదని, దీంతో మరోసారి గట్టిగా కొట్టమని నాగార్జున చెప్పానని వివరించారు. నాగార్జున అలా తన చెంపపై 15 సార్లు కొట్టారని, అప్పటికే తన చెంప కందిపోవడంతో పాటు వాతలు కూడా పడ్డాయని పేర్కొన్నారు. నాగార్జున తన దగ్గరికి వచ్చి క్షమాపణలు చెప్పారు, కానీ తానే వద్దని వారించానని గుర్తు చేస్తూ నవ్వుకున్నారు. సన్నివేశం డిమాండ్ చేస్తే ఇలాంటివి సహజమని ఇషా చెప్పు కొచ్చారు. 1997లో వైఫ్ ఆఫ్ వరప్రసాద్ సినిమాలో తొలి సారిగా అతిథి పాత్రలో ఇషా నటించారు. నాగార్జునతో సినిమా చేసిన తరువాత హిందీ, తమిళ, తెలుగు, కన్నడ భాషలలో ఆమె 50కు పైగా సినిమాలలో నటించి మెప్పించారు. పలు వెబ్ సిరీస్‌లో నటించి ప్రేక్షకులను అలరించారు. 2017లో నిఖిల్ హీరో తెరకెక్కిన కేశవ మూవీలో కూడా నటించారు.



# కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ పార్లమెంట్ వేదికగా మరోసారి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా బుధవారం రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని వ్యాఖ్యానించారాయన. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ అడుక్కుంది. అంతేగానీ కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు అని అన్నారాయన. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి సంభాషణలు జరగలేదని జై శంకర్ వివరించారు. ఆ



సమయంలో చాలా దేశాలు దౌత్యానికి ముందుకొచ్చాయి. కానీ, జోక్యం సరికాదని ఆయా దేశాలకు చెప్పాం అని జైశంకర్ అన్నారు. "వాళ్లకు(ప్రతిపక్షాలకు) ఒక్కటే చెప్పదల్చుకున్నా.. ఏప్రిల్ 22 నుంచి జూన్ 16 మధ్య ఆ ఇద్దరు నేతలకు ఒక్క ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు" అని స్పష్టం చేశారాయన. మే 9వ తేదీన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పాక్ నుంచి దాడులు జరగవచ్చని హెచ్చరించారాయన. అయితే అలాంటి పరిస్థితి వస్తే భారత్ నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని మోదీ వాన్స్‌తో చెప్పారు. ఆర్టికల్ 370, సింధూ జలాల ఒప్పందం.. నెహ్రూ పాలనలో జరిగిన ఈ తప్పిదాలను మోదీ సర్కార్ ఇప్పుడు సరిదిద్దుతోంది. ఉగ్రవాదాన్ని గ్లోబల్ ఎజెండాలో చేర్చడం ప్రధాని మోదీ వల్లే సాధ్యమైంది అని జైశంకర్ అన్నారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, పాక్ ఉగ్రవాదాన్ని విడిచిపెట్టేదాకా ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారారయన.

# జీఎస్ఎల్‌వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

**నెల్లూరు:** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైంది. నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసా-ఇస్రో సింథటిక్ ఆపార్చర్ రాడార్ (నిసార్) అనే ఉపగ్రహం నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఈ ప్రయోగం ప్రారంభమైంది జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్ (జీఎస్ఎల్‌వీ ఎఫ్16) రాకెట్ ద్వారా 2,392 కేజీల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు ఇస్రో సైంటిస్టులు . 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య-సమకాలిక కక్ష్యలోకి నిసార్‌ను ప్రవేశపెట్టారు. భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు 10 ఏళ్లు పాటు సేవలు అందిస్తుంది. భూ కదలికలను నిశితంగా పరిశీలించేందుకు... దాదాపు 11 వేల 200 కోట్ల రూపాయలతో వ్యయంతో నాసా, ఇస్రో సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి.

**భవిష్యత్తులో ఇస్రో-నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు..**

ఈప్రయోగం సందర్భంగా ఇస్రో, నాసా బంధం బలపడి




రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.నారాయణన్ పేర్కొన్నారు. అలాగే, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగన్‌యాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## కోర్టు గది సరిపోదు.. క్రికెట్ స్టేడియం కావాలేమో..!

# సెంథిల్ బాలాజీ కేసులో సుప్రీం వ్యాఖ్యలు!

తమిళనాడు ప్రభుత్వం తీరుపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ మంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రమేయం ఉన్న ఉద్యోగ కుంభకోణంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి మాజీ మంత్రి డబ్బులు తీసుకున్నట్లుగా అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చి ధర్మాసనం తమిళనాడు సర్కారుపై మండిపడింది. ప్రభుత్వం కావాలనే విచారణను ఆలస్యం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మండిపడింది. ప్రభుత్వం కేసును మూసివేసేందుకు ప్రయత్నిస్తే.. న్యాయశాఖ అడ్డుకుందంటూ మందలించింది. ఈ కేసులో 2000 మంది నిందితులు, 500 మంది సాక్షులుగా ఉన్నారన్న ధర్మాసనం.. భారత్‌లో అత్యధిక మంది విచారణలో పాల్గొన్న కేసు ఇదే అవుతుందేమోనని వ్యాఖ్యానించింది. నిందితులందరికీ కోర్టు గది సరిపోదని.. ఓ క్రికెట్ స్టేడియం కావాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితుడు, సాక్షుల పూర్తి వివరాలు సమర్పించాలని సర్వోన్నత న్యాయస్థానం తమిళనాడు సర్కారును ఆదేశించింది. బాలాజీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ విచారణకు హాజరయ్యారు. అన్నాడీఎంకే హయాంలో సెంథిల్ బాలాజీ రవాణాశాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లంచం తీసుకున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీలో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రవాణాశాఖ కేసులో ఆయనను ఈడీ 2023లో అరెస్టు చేసింది. దాదాపు ఏడాదికిపైగా ఆయన జైలులో



ఉన్నారు. బెయిల్‌పై వచ్చాక ఆయనకు స్టాలిన్ ప్రభుత్వం ఆయనను మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు వరకు చేరడంతో ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు ఈ కేసులో మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కుంభకోణంలో 2వేలమందికి పైగా నిందితులుగా పేర్కొంటూ.. బాలాజీకి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేయడానికి తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రయత్నంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరైన కొద్దిరోజులకే తిరిగి మంత్రిగా నియమించడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 26న బెయిల్ రాగా.. 29న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్టాలిన్ కేబినెట్‌లో గతంలో నిర్వహించిన శాఖలనే మళ్లీ కేటాయించారు.

# అప్పటిలోగా పాక్ లింకులేంటో చెప్పాలి

## గౌరవ్ గొగోయ్‌కు హిమంత హెచ్చరిక

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌తో లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు. గొగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్‌ను పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతం పై పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ



అంశం చర్చకు వచ్చింది. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ "ప్రధాని మోదీ పాక్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన (అమిత్‌షా) ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగొయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు. దేశానికి, సైన్యానికి అనుకూలంగానే తాము మాట్లాడుతున్నామని, శత్రువులుగా మాత్రం తమను పరిగణించవద్దని అన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత హిమంత బిశ్వశర్మ హెచ్చరికలు వెలువడటం గమనార్హం.

## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై



భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీవల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'




**ఇంటర్నెట్ డెస్క్:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల్ని నియంత్రించేందుకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది. ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచే అమలులోకి వస్తుందని అధికారులు బుధవారం వెల్లడించారు. మంగళవారం జరిగిన సమావేశంలో రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను బుధవారం జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్టులు పెట్టుకొనేలా ఇండోర్‌లో ఓ క్యాంపెయిన్ చేపట్టాలని సప్రే ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇండోర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే.. సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ.5వేల జరిమానా లేదా రెండూ ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇండోర్ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఉల్లంఘనులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసిన నేపథ్యంలో ఇండోర్ జిల్లా యంత్రాంగం కఠినచర్యలకు ఉపక్రమించింది.

## సింధూ నదిలో పడిపోయిన ఐటీబీపీ బస్సు..

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఐటీబీపీ(ఇండో-టిబెటియన్ బోర్డర్ పోలీసులు) ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. వర్షాల కారణంగా అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో పోలీసు సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఐటీబీపీ సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది, బస్సు డ్రైవర్ తప్పించుకు



న్నారు. అతి కష్టం మీద వారంతా బయటకు వచ్చారు. గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా సింధూ నది నీటిలో బస్సు మునిగిపోయింది. అయితే, భారీ వర్షాల కారణంగా వాహనం అదుపుతప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సిబ్బందికి సంబంధించిన గన్స్, వస్తువులు నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు మూడు గన్స్‌ను వెతికిపట్టుకున్నట్టు సమాచారం. ఇక, ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

## కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజేయంద్ర

కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత కలహాలు రోజురోజుకు పెరుగుతున్నట్లుగా ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర చేసిన వ్యాఖ్యలతో ఆ రాష్ట్ర రాజకీయాలు వేడేక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత కలహాలను



ఎదుర్కొంటోందని, పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పుడు ఎమ్మెల్యేల విశ్వాసాన్ని కోల్పోయారని, పార్టీలో భారీ గొడవ జరుగుతోందన్నారు. ఈ దీపావళికి కాంగ్రెస్‌లో పెద్ద ఊహించని ఘటన జరుగుతుందని ఆయన జోష్యం చెప్పారు. మేము ముందు నుంచీ చెబుతున్నామని విజయేంద్ర అన్నారు. మనకు వస్తున్న వార్తలు కాంగ్రెస్ పార్టీలో అంతా బాగాలేదని స్పష్టంగా చెబుతున్నాయన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవచ్చు.. కానీ కాంగ్రెస్ అంతర్గత యుద్ధం ఇప్పుడే మొదలవుతుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎంపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎంగా చేయాలని కోరుకుంటున్నారని.. మరికొందరు ఏసీసీఐ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కోరుకుంటున్నారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యనే కొనసాగాలని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువునా చీలిపోయిందని.. ఎమ్మెల్యేలను ఒప్పించేందుకు సీఎం తమ ప్రాంతాల్లో రూ.50కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రకటించారని.. అయితే, ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదన్నారు. గత కొంతకాలంగా కర్నాటక కాంగ్రెస్‌లో సీఎం పీఠం మార్పులు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.